
### శ్రీస్వయంభు శిలింగానికి రుద్రాబిషేకం




# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 06, మే 2025 16 పేజీలు

# ఇక పకడ్బందీ పర్యవేక్షణ

2 లో..



- గ్రామాల్లో నిఘా మానిటరింగ్ కమిటీలు
- అవకతవకలకు పాల్పడితే చర్యలు
- గ్రామస్థాయి కమిటీల్లో ఐదుగురు సభ్యులు
- పని దినాలను తగ్గించిన కేంద్రం
- నాలుగు మాసాలుగా అందని వేతనాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. పథక అమలులో పలు లోపాలు అవకతవకలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో మరింత పకడ్బందీగా మానిటరింగ్ చేయాలని ప్రభుత్వము నిర్ణయించింది. 2005 ఆగస్టు 25న యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి పనులు కల్పించేందుకు గాను ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారు. అర్హులైన కూలీలందరికీ జాబ్ కార్డ్స్ అందజేసి సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పించాలని అప్పటి ప్రభుత్వము నిర్ణయించింది. అందుకు అనుగుణంగా పథకాన్ని కొనసాగిస్తూ వచ్చారు. గ్రామాల్లో ఈ పథకం కింద ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి గావించారు.

## 10రూ.కోట్ల విలువ గల గంజాయి ధ్వంసం

16లో... భువనగిరి, మే 5 ప్రభాతవార్త:

## మంచి నీటి సమస్య తలెత్తనీయకండి

16లో...

కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్


ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

## మడుగుల్లోని మురికి నీరే మంచి నీరు

- అడవి జీవనమే ఆధారం
- 50 ఏళ్లు తిరగకుండానే మంచాన పడుతున్న జీవాల కాపర్లు
- వృత్తిదారుల సంక్షేమంపై శీత కన్ను
- గొల్లు మంటున్న గొల్ల కురుమ కుటుంబాలు
- పోరాడి సాధించుకున్న జీవోలు గాలికే
- పట్టించుకోని పాలకులు

మడుగు, మతుక్కుల్లోని మురికి నీరే జీవాలా కాపరులకు మంచినీళ్లు.. నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా భుజాన గొంగడి వేసి వేసవి సీజన్ వచ్చిందంటే మూట ముళ్లే సర్దాల్సిందే. తరతరాల నుండి వస్తున్న జీవాల

గుండాల, మే5 (ప్రభాతవార్త):



2 లో..

## భూసమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

- కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్
- గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- సభల వద్ద సహాయక కేంద్రాలు
- నెల రోజుల్లో సమస్యలకు పరిష్కారం,

2 లో..

గరిడేపల్లి, మే 5, ప్రభాతవార్త



# ఇక పకడ్బందీగా పర్యవేక్షణ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. పథక అమలులో పలు లోపాలు అవకతవకలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో మరింత పకడ్బందీగా మానిటరింగ్ చేయాలని ప్రభుత్వము నిర్ణయించింది. 2005 ఆగస్టు 25న యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి పనులు కల్పించేందుకు గాను ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారు. అర్హులైన కూలీలందరికీ జాబ్ కార్డ్స్ అందజేసి సంవత్సరంలో 100 రోజులు పనులు కల్పించాలని అప్పటి ప్రభుత్వము నిర్ణయించింది. అందుకు అనుగుణంగా పథకాన్ని కొనసాగిస్తూ వచ్చారు. గ్రామాల్లో ఈ పథకం కింద ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి గావించారు. ఇప్పటికీ పనులు కొనసాగుతున్నాయి. ప్రతి సంవత్సరం మార్చి నెలలో పనులు ప్రారంభిస్తారు. వర్షాలు కురిసేంతవరకు పనులు కొనసాగిస్తూ ఆ తర్వాత నిలిపివేస్తారు. వేసవికాలంలో గ్రామాల్లో కూలీలకు పనులు దొరకని నేపద్యంలో ఉపాధి పనులు ఎంతగానో ఉపయోగపడతాయి. వంద రోజులు పనులు చేస్తే ఆదాయం వస్తుంది. కుటుంబాలను పోషించుకోవటం తేలిక అవుతుంది. ఈ క్రమంలోనే పథకాన్ని గత రెండు దశాబ్దాలుగా కొనసాగిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వము పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. గ్రామ పంచాయతీ స్థాయిలో నిఘా పర్యవేక్షణ (విజిలెన్స్ మానిటరింగ్) కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతము రాష్ట్రస్థాయిలోనే నిఘా కమిటీలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి గ్రామస్థాయిలో కూడా పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించి ఆయా జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. పనులు చేపట్టడంలో పారదర్శకత ఉండాలని అవకతవకలకు ఆస్కారం లేకుండా పనులు కొనసాగాలని ఉద్దేశంతో నిఘా పర్యవేక్షణ కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. సంవత్సరానికి ఒకసారి సామాజిక తనిఖీ నిర్వహిస్తారు. ఈ తనిఖీలలో అవకతవకలకు పాల్పడ్డ వారిపై చర్యలు కూడా తీసుకుంటారు. అవసరమైతే సిబ్బందిని సస్పెండ్ చేయడంతో పాటు పైకాన్ని రికవరీ కూడా చేసేలా చూస్తారు. ప్రతి సంవత్సరం ఈ తంతు కొనసాగుతుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వము ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసే పని దినాల సంఖ్యను 6.5 కోట్లకు తగ్గించింది. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను 12 కోట్ల పని దినాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరగా 6.5 కోట్ల పని దినాలు కేంద్రం మంజూరు చేసింది. గత ఆర్థిక సంవత్సరం 8 కోట్ల పని దినాలు మంజూరు చేయగా ఈసారి అందులో 1.5 కోట్లు తగ్గించింది. డిమాండ్ ఆధారంగా కాకుండా అవసరాల మేరకు పనులు చేపట్టాలని రాష్ట్రానికి పంపిన ఉత్తర్వుల్లో కేంద్ర ప్రభుత్వము పేర్కొంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 100 శాతానికి మించి పనులు జరగడాన్ని కేంద్ర ప్రభుత్వము గుర్తించింది. రాష్ట్రానికి ప్రత్యేక బృందాలను పంపి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా పనులు చేశారని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పని దినాలను తగ్గించింది. పది దినాలు తగ్గించడంతో రాష్ట్ర ప్రభుత్వము అసంతృప్తితో ఉంది. కేంద్ర ప్రభుత్వానికి పని దినాలు పెంచాలని విన్నవించింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం పెంచే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో చేపట్టే పనులు కూడా తగ్గనున్నాయి. పలు పనులపై ప్రభావం కూడా చూపనుంది. పనుల కోసము దరఖాస్తులు చేసుకునే వారి సంఖ్య ఎక్కువైంది. జాబ్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నారు. దీంతో పని దినాలను పెంచకపోతే కూలీలకు పనులు కల్పించలేరు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వము కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తుంది. ఎప్పుడైతే కేంద్ర ప్రభుత్వము పని దినాల సంఖ్యను 6.5 కోట్లకు తగ్గించిందో మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించేందుకు గ్రామస్థాయిలో నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలని పకడ్బందీగా పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కొక్క గ్రామస్థాయి ఐదుగురు సభ్యులు ఉంటారు. ప్రభుత్వ సిబ్బంది సభ్యులుగా ఉంటారు. పక్క గ్రామాల్లోని వారిని కమిటీల్లో నియమిస్తారు. కమిటీ సభ్యులంతా వారానికోసారి గ్రామాల్లో చేస్తున్న పనులను పరిశీలిస్తారు. పనుల మంజూరు నిర్వహణ తీరుతెన్నులు కూలీలు ఎంతమంది హాజరవుతున్నారు వారికి వేతనాలు ఎలా చెల్లిస్తున్నారు తదితర వివరాలను నమోదు చేసి మండల పరిషత్ అధికారులకు పంపే బాధ్యత కమిటీ సభ్యులకు ఉంటుంది. మండల పరిషత్ అధికారులు పరిశీలించి జిల్లా కలెక్టర్లకు నివేదిక పంపుతారు. అందుకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు. ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీల ప్రక్రియ ఇక నిర్ణీత షెడ్యూల్ ప్రకారము నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. మొదటి వారంలో తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొంది. పనుల జాబితాలను మండల కంప్యూటర్ సెంటర్లు జిల్లా కంప్యూటర్ సెంటర్ల ద్వారా సామాజిక తనిఖీల కమిటీలకు ఉపాధి హామీ సిబ్బంది అందజేయాలి. పనులకు సంబంధించి సమగ్ర సమాచారము అందజేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో జిల్లా పరిషత్ సీఈఓ లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలి. సామాజిక తనిఖీల్లో గుర్తించిన అక్రమాలకు అవకతవకలకు బాధ్యులైన ఉద్యోగుల నుండి నిధుల రికవరీ వెంటనే చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వము జారీచేసిన ఆదేశాలలో పేర్కొంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీ, సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాలలో పనులు పుంజుకున్నాయి. పశువుల పాకల నిర్మాణంతోపాటు భూ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రహదారులకు ఇరువైపులా ఉన్న కంపచెట్ల తొలగింపు ఇంకుడు గుంతల నిర్మాణము పంట కాలువల మరమ్మతులు తదితర పనులు జరుగుతున్నాయి. అధికారులు కూడా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారు. ఇది ఇలా ఉండగా నాలుగు మాసాలుగా వేతనాలు ఇవ్వడం లేదని ఉపాధి పథకంలో పనిచేస్తున్న సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు విడుదల చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన కూడా తెలిపారు. నిత్యం పనులను పర్యవేక్షి స్తూ క్షేత్రస్థాయిలో తిరుగుతూ పనులు ముమ్మరంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నప్పటికీ వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఉపాధి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలవారీగా వేతనాలు వస్తేనే కుటుంబాలు గడవడం కష్టంగా ఉన్న తరుణంలో నాలుగు మాసాలుగా వేతనాలు చెల్లించకపోవడం అన్యాయం అంటున్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న తమ ఆర్థిక పరిస్థితిని గుర్తించి వెంటనే వేతనాలు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఒకవైపు నిత్యవసర వస్తువులు మరోవైపు కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి భారం పడిన నేపథ్యంలో వేతనాలు నాలుగు నెలలుగా బకాయి పడడంతో కుటుంబాలను పోషించుకోవడం ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇక గ్రామాల్లో ఉపాధి హామీ పథకాన్ని మరింత పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేసేలా అవకతవకలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా పనులు జరిగేలా ప్రభుత్వము చర్యలు చేపట్టింది.

# భూ సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

*గరిడేపల్లి, మే 5, ప్రభాతవార్త*

భూ సమస్యలు పరిష్కరించే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ తెలిపారు. గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం, తాళ్ల మల్కాపురం గ్రామాల్లో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సులను సోమవారం ఆయన ప్రారంభించి, గ్రామసభల తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూభారతి చట్టం అమలులో భాగంగా గరిడేపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేసిందని తెలిపారు. దీనిలో భాగంగానే జిల్లాలో ఎక్కడా లేనివిధంగా గరిడేపల్లి మండలంలో మొదటగా భూభారతి గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామసభల ద్వారా రైతులు ఇచ్చిన దరఖాస్తులను నూతన భూభారతి చట్ట ప్రకారంగా సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. రైతులు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలించి విచారణ జరిపి నెల రోజుల్లో వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ సభలు నిర్వహించిన సమయంలో రైతులు పాల్గొని తమ సమస్యలను దరఖాస్తు రూపంలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. రైతులు దరఖాస్తులు నింపే విషయంలో ఇబ్బందులు లేకుండా గ్రామసభలు నిర్వహించే చోట సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకు వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి వాటిని పరిశీలన చేసి అర్హతను నిర్ధారిస్తారని తద్వారా సంబంధించిన వారికి ఉత్తర్వులు జారీచేస్తారని వివరించారు. రెవిన్యూ గ్రామ సభల్లో రైతులు అందించే దరఖాస్తులను పూర్తి ఉచితంగా స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ రెవెన్యూ సదస్సు ద్వారా రాయినిగూడెం రెవిన్యూ గ్రామంలో 140 దరఖాస్తులు, తాళ్ల మల్కాపురం రెవెన్యూ గ్రామంలో 73 దరఖాస్తులు రైతులు నుంచి స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో హుజూర్నగర్, కోదాడు ఆర్డీవోలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, డి ఏ ఓ రాజేందర్ రెడ్డి, గరిడేపల్లి తహసిల్దార్ బండ కవిత, నడిగూడెం కోదాడు తహసిల్దార్లు సరిత, వాజిద్ అలీ, ఆర్ ఐ లు ప్రవీణ్, రాంబాబు, దబ్రేజ్ తోపాటు రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# మడుగుల్లోని మురికి నీరే మంచినీరు

*గుండాల, మే5 (ప్రభాతవార్త):*

మడుగు, మతుక్కుల్లోని మురికి నీరే జీవాలా కాపరులకు మంచినీళ్లు.. నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా భుజాన గొంగడి వేసి వేసవి సీజన్ వచ్చిందంటే మూట ముళ్లే సర్దాల్సిందే. తరతరాల నుండి వస్తున్న జీవాల పెంపకాన్నే వారసత్వ ఆస్తిగా గొల్ల కురుమల స్వీకరిస్తుండడం ఆనవాయితీ. నిప్పుల కొలిమిలా మండుతున్న ఎండలను... కాలం నాగు లాంటికరిసేటి పాములను సైతంలెక్క చేయకుండా... మురికినీటినే సేవిస్తూ.. దాహాన్ని తీర్చుకుంటూ గొర్రెల, మేకల పెంపకం వృత్తినికొనసాగిస్తూ కడు దుర్భరజీవి తాలతోకాల ంవెళ్లదీస్తున్నగొర్రెల,మేకలపెంపకందారుల కన్నీటి వ్యథలు ఇవి. పోరాడి సాధించుకున్న జీవోలను అధికారులు గాలికి వదిలేయడంతో నేడు ప్రభుత్వ భూములు లేకుండా గ్రామీణప్రాంతాలో ్లమాయమ వుతున్నాయి.మేత కోసం వెళ్లినా గొల్లకురుమలు ప్రమాదవశాత్తు రోడ్డుప్రమాదాలకు గురై నిండు ప్రాణాలు కోల్పోయి బాధిత కుటుంబాలు రోడ్డున పడుతున్న అక్కున చేర్చుకోవడానికి పాలకులకు చేతులు రాకపోతుండడంతోదిక్కు తోచనిస్థితిలోనేడుకొట్టుమిట్టాడుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం ఎన్నో పోరాటాలు చేసి దక్కించుకున్న జీవనం సైతం అమలు చేయకుండా అధికారులు అణగదొక్కుతున్నారు.జీవాల మేత కోసంప్రభుత్వప డావుభూములనువినియోగించుకోవచ్చునిఅగస్టు 1,1996న జీవో ఎం.ఎస్ నెంబర్ 1016ను, ప్రభుత్వ భూముల్లో పెరిగిన తుమ్మ చెట్ల కొమ్మలను నరికి జీవాల మేతకు వేసుకోవచ్చని స్పష్టంగాపేర్కొన్నప్పటికీ, మిషన్ కాకతీయ పథకంలో కూకటి వేళ్లతో తుమ్మచెట్లనుతొలగించారు. చివరకు ప్రభుత్వ పడావు భూముల్లో మేకలు, గొర్రెలు మేసే చెట్లనునాటుతున్నారు. ఫలితంగా జీవాలను ఎలా పెంచుకోవాలంటూ అధికారులనుగొల్లకురుమలు నిలదీస్తే ఒక్క చెట్టు కొమ్మను కొరికినా క్రిమినల్ కేసులునమోదు చేస్తామని బెదిరిస్తున్నారని పలువురు జీవాల కాపరులు ఆరోపిస్తున్నారు . ఎంతో మంది నేతలు మారుతున్నాజీవాల పెంపకం దారుల కుటుంబాల తలరాతలు మారడంలేదు. నోరు ఉండి చెప్పు కోలేని మూగజీవాల గోసను పరిష్కరించుకోవడానికి జీవాలకాపరులు పడరానిపాట్లు పడుతున్నఅధికారులు కనికరం చూపడంలేదు. ప్రతి ఏటా జనవరి చివరివారం నుంచిజూన్ నెల వరకు పిల్లపాపలను వదిలి మూటముల్లె సర్దుకొని గొర్రెల కాపరులుమేతకోసం నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, జనగామ, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి తదితర జిల్లాల కు జీవాలనుతోలుకపోయి జీవన పోరాటం గడుపుతూ కటిక పేదరికంలో మగ్గుతుప్నాలకుల మనస్సు మాత్రం కరగడం లేదు.అడవి జీవనమే వారికి బతుకుపోరుకు దిక్కయింది. సంవత్సరాల తరబడి ఇంటి ముఖం చూడని కుటుంబాలు ఈవృత్తిలో ఉన్నాయి. పొట్టకూటికోసం కడుపు చేత పట్టుకోని సుదూర ప్రాంతాలకు వలస పక్షుల వలసలుపోతూ జీవాల పెంపకం కొనసాగిస్తున్నారు. నిత్యం జీవాల కాపరులుఅనేక బెదిరింపులకు, వేదింపులకు, ఛీత్కారాలకు గురవుతూ బిక్కు బిక్కుమంటూకాలం వెళ్లదీస్తున్నారు. నిత్యం వందకిలోమీటర్ల దూరం జీవాలను మేత కోసం తిరుగుతుండడంతో అనతికాలంలోనే ఈ వృత్తిపై ఆధారపడ్డవారు తీవ్ర అనారోగ్యానికి గురై సరియైవైద్యానికినోచుకోకమృత్యువాతపడుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు.ఇంతటి కన్నీళ్ళ వ్యథలను దిగమింగుతూ కుటుంబ జీవన పోరాటం చేస్తున్న గొల్ల కురుమల సంక్షేమానికి పెద్దపీట వేయడంలో పాలకులు శీత కన్ను పెడుతున్నారని సర్వత్ర విమర్శలు వేలువెత్తుతున్నాయి.. చివరకు గొర్రెల పోషణకు కావాల్సిన షెడ్లను ఇజీఎస్ పథకంలో మంజూరిచేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలోని అధికారులు షెడ్లుమంజూరి చేయడానికి సవాలక్షా కొరివిలు పెడుతున్నారని పలువురు లబిదారులు ఆరోపిస్తున్నారు. రోడ్డు ప్రమాదంలోగొర్రెలకాపరి, గొర్రెలు చనిపోయిభాదిత కుటుంబాలు రోడ్డున పడ్డ అక్కున చేర్చుకోవడానికి పాలకులకు మనస్సుచలించడంలేదన్న విమర్శలు సైతం లేకపోలేదు.కనీసం కుక్కల దాడిలోచనిపోయిన గొర్రెలకు పరిహారం చెల్లించి అదుకునే నాథుడే కరవవ్వడంతోగొల్లకురుమల కుటుంబాలు గొల్లుమంటున్నాయి. నిత్యం వందల కిలోమీటర్లను దూరం వెళ్లి జీవాల మేత కోసం తోలుకొని వెళ్లి వస్తుండడంతో ఆనతి కాలంలోనే గొర్రెల కాపరుల మోకాళ్లు అరిగి నడుములు వంగి మంచాన పడుతున్న సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొల్లాలుగా ఉన్నాయి. ఇటీవ్యవసాయ రైతాంగాన్ని ఎలా అయితే బీమా ప్రీమియం చెల్లించి ప్రభుత్వం అదుకుంటుదో అదే తరహాలో గొర్రెల కాపరుల సహకార సంఘాల్లో సభ్యులైన గొర్రెలకాపరులకు, గొర్రెలకు బీమా చేసి అక్కున చేర్చుకోవడానికి పాలకులకు చేతులు రావాలని వృత్తిదారులు కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే నిత్యము పుట్టెడు కన్నీళ్ళను దిగమింగుతూ నమ్ముకున్న వృత్తిని వదల లేక కుటుంబ పోషణ నిమిత్తం సుధీర ప్రాంతాలకు వెళ్లి వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తున్న జీవాల కాపరుల సంక్షేమానికి ఇతర చేతివృత్తుల తరహాలోనే చేయూత పథకంలో పెన్షన్లను పాలకులు మంజూరు చేసి ఆక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోనిమోటకొండూరు ,రాజాపేట ,తుర్కపల్లి,గుండాల ,మోత్కూరు ,అడ్డగూడూరు, ఆత్మకూరు తదితర మండలాల్లో పిడుగుపాటుకు గురై అనేక గొర్రెలు చనిపోయిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో అండగా నిలవాల్సిన పాలకులు కుటుంబాల పరామర్శాలకే పరిమితం కాకుండా పూర్తిస్థాయిలో బాధితుల కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆపన హస్తం అందించేంత వరకు పట్టు వదలని విక్రమార్కుల శాశ్వత పరిష్కారం కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వృత్తిపై అనేక కుటుంబాలు ఆధారపడి జీవన పోరాటం సాగిస్తున్న విపత్కర పరిస్థితుల్లో చనిపోయిన ఏ ఒక్క జీవాల కాపరికి ప్రభుత్వం నుంచి నయా పైసా పరిహారం అందిన దాఖలాలు లేకపోవడంతో బాధితుల కుటుంబాలు రోడ్డున పడి బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్న సంఘటనలు లేకపోలేదు. విపత్కర పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదంలో ,కుక్కల దాడిలో చనిపోయే మూగజీవాలకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించేలా చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సకాలంలో పూర్తిచేసి , వృత్తిపై ఆధారపడ్డ గొర్రెల కాపరులకు, జీవాలకు ప్రభుత్వమే బీమా చేసి ఆపన్న హస్తం అందించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయాలని గొర్రెల ,మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

**తుర్కపల్లి, మే 5 (ప్రభాత వార్త)**
తుర్కపల్లి మండలం గోపాల్పూర్ గ్రామంలో ఈనెల 1 వ తేదీన జరిగిన యువకుని హత్య కేసును పోలీసులు ఛేదించారు. సోమవారం తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ తుర్కపల్లి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన దాసారం సాయికుమార్ (25) ఈ నెల ఒకటవ తేదీ నుండి కనిపించడం లేదని తండ్రి దాసారం రాములు తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో ఈనెల రెండవ తేదీన ఫిర్యాదు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని విచారణ లో భాగంగా గోపాల్ పురం గ్రామానికి వెళ్లి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో లభించిన ఆధారాలతో పోలీసులు అదే గ్రామానికి చెందిన



తలారి ఆంజనేయులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. గత కొంత కాలంగా యువకుడు సాయికుమార్ తన భార్యను వేధింపులకు గురి చేస్తున్నాడని, అందుకే సదరు యువకుని ఈనెల 1వ తేదీన చంపేశానని, నిందితుడు తలారి ఆంజనేయులు ఒప్పుకున్నాడని తెలిపారు. మరో ముగ్గురు నిందితులు గువ్వ రమేష్, తలారి కొండయ్య, తలారి వెంకటేష్ సహాయంతో నిందితుడు తలారి ఆంజనేయులు యువకుడు సాయికుమార్ ను ఐరన్ పైపుతో కొట్టి, డ్రిప్పు పైపు టవాల్తో గొంతు నలిమి చంపానని వెల్లడించారు. అనంతరం యువకుడు డెడ్ బాడీని ములుగు మండలం సింగన్నగూడెం శివారులో ఓ వంతెన కింద వడేసి డీజిల్ పోసి కాల్ చేసామని తెలిపారు. దీంతో ఈ నెల నాలుగవ తేదీన గోపాలపురం గ్రామంలో ప్రధాన నిందితుడు తలారి ఆంజనేయులు తో పాటు హత్యకు సహకరించిన మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నలుగురు నిందితులను సోమవారం మీడియా ముందు ప్రవేశపెట్టినట్లు నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఫిర్యాదు అందిన మూడు రోజుల్లోనే కేసును ఛేదించిన ఎస్సై తక్యుద్దీన్ పాటు హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, ప్రదీప్ కుమార్, కానిస్టేబుళ్లు రవి నాయక్, నరసింహ, శివకుమార్, మీరా హుస్సేన్ లను సీఐ కొండలరావు అభినందించారు

# సైబర్ నేరాలు డ్రగ్స్ నియంత్రణపై పోలీసు కళాజాత

**నడిగూడెం, మే 5, (ప్రభాతవార్త):**
ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు నడిగూడెం ఎస్సైఅజయ్ కుమార్ మండల కేంద్రంలోని కాగితరామచంద్రపురం గ్రామం లో సోమవారం సైబర్ నేరాలపైన, అన్ లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్పీ కె. నరసింహ ఆదేశాల మేరకు ప్రజలకు పోలీసుకు మైత్రి కలిగి ఉండాలని పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని గ్రామ పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు ఉందన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయన్నారు. గ్రామంలో వర్గాలుగా ఏర్పడి ఎప్పుడు గొడవలు పడుతూ ఉంటే గ్రామం అభివృద్ధి చెందదు అన్నారు. గ్రామ వాతావరణం పిల్లల, యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది అన్నారు. సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డ్ లలో ఒకసారి నమోదైతే పేరు ఎప్పటికీ అలాగే నిలిచి పోతుంది అన్నారు. ఒక వ్యక్తిపై రౌడీ షీటర్, సస్పెక్ట్ షీటర్ గా పోలీసు రికార్డ్ లో నమోదైతే జీవితకాలం ముద్ర అలాగే ఉంటుంది అన్నారు. ఎలాంటి అల్లర్లు జరిగిన, ఎన్నికల సమయం వచ్చిన సమస్యలు సృష్టించే



వ్యక్తిని ప్రతి సారి బైండోవర్ చేస్తామన్నారు. ఇంటికి ఎన్నికల సమయంలో, ఇతర అత్యవసర సమయంలో పోలీసు లు వచ్చి దర్యాప్తు చేస్తున్నారు అంటే చెడు పేరు వస్తుంది అన్నారు. యువత ఒక్కసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే విషయంలో, పాస్ పోర్ట్, వీసా పొందే విషయంలో పోలీసు అనుమతులు ఇవ్వబడవు, సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది అన్నారు. మహిళలను గౌరవించాలి, మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను, పిల్లలను వేదిస్తే షీ టీం నెంబరు 8712686056 కి ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుంది అన్నారు. ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి, లాటరీ వచ్చినది, తక్కువ వడ్డీ లోన్ లు ఇస్తాము, డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తాము, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుంది ఇలాంటివి ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవద్దు అన్నారు. బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దు, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దు. అశ్లీలపు వీడియో కాల్స్ మాట్లాడి ప్రాణలమీదకు తెచ్చుకోవద్దన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తగా ఉండాలి, మద్యం తాగి వాహనాలు నడవవద్దు, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అన్నారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మన గ్రామంలోకి రానివ్వద్దు, ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం తెలపాలన్నారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయవద్దు. పిడిఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేయొద్దు. పేకాట, బెట్టింగ్ లాంటి, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు. వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలన్నారు. శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమం నందు కానిస్టేబుల్ ప్రతాప్ రెడ్డి, మహిళ కానిస్టేబుల్ చందన, హోం గార్డ్ ఎ.శ్రీనివాస్, షి టీం మహిళ హెడ్ కానిస్టేబుల్ కవిత,సాయి జ్యోతి ,పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య,గోవయ్య,చారి, గురు లింగం, కృష్ణ, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

**డిండి, మే 5, (ప్రభాతవార్త)**



మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని, అమ్మ వారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయక్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, డిండి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చి రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి, మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి, సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, నారయ్య, శ్రీను, తాటికొండ శ్రీను, శ్రీనివాస్ రెడ్డి. టీ.లచ్చయ్య, పెద్ద జంగయ్య, అనుపటి వెంకటయ్య,,అంతిరెడ్డి, జమ్ములు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**డిండి, మే 5, (ప్రభాతవార్త)**
దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు 202526 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డి.నారాయణరెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సరానికి తరగతుల వారిగా ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు, సీఈసీలో 40 సీట్లు, ఎంఈసి లో 40 సీట్లు భర్తీ చేస్తామని తెలిపారు. తేదీ 05052025 నుండి 2052025 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన, సువిశాలమైన తరగతి గదులు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, డిజిటల్ విద్యాబోధన ,ఆహ్లాదకరమైన వాతావరణం, పి ఎం శ్రీ లో భాగంగా విద్యా విహారయాత్రలు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ , సుదూర ప్రాంత విద్యార్థినిలకు హాస్టల్ వసతి కల్పించబడుతుందని విద్యార్థులుసంబంధిత సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# నేరాలు-దారుణాలు

## తల్లిదండ్రులు లేని పిల్లలకు ఆర్థిక సహాయం

**తుర్కపల్లి ,మే 5 (ప్రభాతవార్త)**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బొల్లారం నాని దంపతులు ఇటీవల చనిపోవడంతో ఆయన పిల్లలకు సోమవారం మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పోగుల ఆంజనేయులు, ఇమ్మడి మల్లప్ప, వార్డు సభ్యులు బొల్లారం రవి ,చిన్నూరి దానయ్య, పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత, కేసు నమోదు


**హుజూర్ నగర్ టౌన్, మే 5, (ప్రభాతవార్త :**



అనుమతి లేకుండా ఇసుక సరఫరా చేస్తున్న ట్రాక్టర్ ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు హుజూర్ నగర్ ఎస్సై జి ముత్తయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో కాల్వపల్లి గ్రామానికి చెందిన గోపలదాసు నరేందర్ తన ట్రాక్టర్ తో కాల్వ పల్లి వాగు నుండి ఇసుకను నింపుకొని అనుమతి లేకుండా హుజూర్ నగర్ పట్టణానికి ఇసుక రవాణా చేస్తుండగా మిర్యాలగూడెం రహదారిలో పెట్రోల్ బంక్ సమీపంలో పట్టు కొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు .

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్యాపేట టౌన్, మే 5, (ప్రభాతవార్త):**



గీత కార్మికులకి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామానికి చెందిన రాగిరి ఎల్లయ్య గౌడ్ ఆదివారం సాయంత్రం రోజు మాదిరిగా తాడిచెట్టు ఎక్కగా ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో తాటి చెట్టు పైనుంచి కింద పడ్డ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాగిరి ఎల్లయ్య గౌడ్ వయసు 62 సంవత్సరాలు (వృత్తి గీత కార్మికుడు) ఆయనకు 62 సంవత్సరాలైనా కులవృత్తి మానకుండా తన వృత్తి ఆధారంగా చేసుకొని బ్రతుకుతున్న అతనికి ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో కిందపడ్డారు. తన వృత్తిని నమ్ముకొని బ్రతుకుతున్న ఆయనకు ఇలాంటి సంఘటన జరగడం కుటుంబాన్ని తీవ్రంగా బాధించింది. అతను తాడిచెట్టు పై నుంచి కింద పడ్డ కొద్దిసేపటికి చుట్టుపక్కన వాళ్ళు చూసి అతని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్కు తరలించారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు సీజ్ చేసిన పోలీసులు

**చిట్యాల, మే 5, (ప్రభాతవార్త)**
వాహనదారులు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని సిఐ



నాగరాజు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సోమ వారం ఎస్ ఐ ధర్మ ల ఆధ్వర్యంలో నాఖా బంది నిర్వహించారు. ఇందులో భాగంగా నంబరు ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలను 20 పట్టుకుని సీజ్ చేశారు. నంబరు ప్లేట్లు లేకుండా వాహనాలను నడపొరాదని ప్రతి వాహనానికి నంబర్ ప్లేట్లను కలిగి ఉండాలని లేనిచో వాహనాలని జప్తు చేస్తామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపరాదని, పబ్లిక్ ప్లేసుల్లో మద్యం సేవించరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. చట్టాన్ని మీరిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సీనియారిటీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి



*కోదాడ, మే 5, ప్రభాతవార్త:*

ఉద్యోగ విరమణ పొంది ఏడాది కాలం పూర్తి అయినా నేటి వరకు ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయకపోవడం బాధాకరమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ఎస్ టి ఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసి కుటుంబ బాధ్యతలు, అనారోగ్యాలతో బాధపడుతున్న రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. కాగా ఏడాది కాలం నుంచి బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్న వారికి మంజూరు చేయకుండా ఇటీవల రిటైర్డ్ అయిన ఉపాధ్యాయ సంఘ నాయకులమని చెప్పుకునే వారు మరికొందరు దొడ్డి దారిన పైరవీల ద్వారా బెనిఫిట్స్ అన్ని మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు. అక్రమంగా బెనిఫిట్స్ మంజూరు చేసిన అధికారులను ఈ కుబేర్ నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. పైరవీల ద్వారా అక్రమంగా లబ్ధి పొందిన వారి నుండి రికవరీ చేసి సీనియారిటీ ప్రాతిపదికన బెనిఫిట్స్ అందించాలని సంఘ పక్షాన ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ టి ఓ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో టాప్రా సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు శివరామయ్య, రిటైర్డ్ ఉద్యోగులు గోవిందరావు, మేకల సుధాకర్ రావు, తెల్లాకుల నాగేశ్వరరావు, కే గోపి,సిరంగి నరసింహారావు, కే కృష్ణవేణి, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన కలిగి ఉండాలి

*కోదాడ, మే 5, ప్రభాతవార్త:*




సమాచార హక్కు చట్టం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోవింద నవీన్ తెలిపారు. సోమవారం పట్టణంలోని కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా జాయింట్ సెక్రటరీగా షేక్ అమీర్ పాషా ను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు చేతిలో సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాంటిదని సామాన్యుడికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా కార్యకర్తలు పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూసి అవినీతి రహిత సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

*కట్టంగూర్, మే 5, ప్రభాతవార్త*



దైవ చింతనతోనే ప్రతి ఒక్కరిలో మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం ఆయన కట్టంగూరు మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ గంగాదేవమ్మ జాతరకు హజరై అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తులు కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే వీరేశం ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు సుంకరబోయిన నరసింహ, మాద యాదగిరి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చుపల్లి గంగాధర్ రావు, మాజీ సర్పంచ్ దోమల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ గట్టిగొర్ల సత్తయ్య, ముక్కాముల శేకర్ యాదవ్, మిట్టపల్లి శివ శంకర్ , ముక్కామల యాదయ్య, సుంకరబోయిన గంగాధర్, ముక్కామల శ్రీశైలం, గట్టిగార్ అంజి బాబు, సుంకరబోయిన వేణు, సుంకరబోయిన ఎల్లయ్య, ముక్కామల శ్రీను, ముక్కామల రాకేష్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల సంతాపం

*నడిగూడెం, మే 5, ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన నడిగూడెం కు చెందిన కాసాని సత్యం మృతి పట్ల మండల సిపిఎం నాయకులు సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లం కొండ సత్యనారాయణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు వీరాంజనేయులు, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, కాసాని పుల్లయ్య, కాసాని నాగేశ్వరావు, కాసాని ఎల్లయ్య, కాసాని వెంకట్ నారాయణ, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులైన లబ్ధిదారులకే మంజూరు చేయాలి

*మునగాల మే 5 ప్రభాతవార్త*



మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ కోదాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కత్తి నాగబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూమిలేని,ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, కులాల వారిగా, గ్రూపుల వారిగా గ్రామాలలో స్థానిక అధికార పార్టీ నాయకులు వ్యవహరించకుండా ఎటువంటి రాజకీయజోక్యం లేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారులు ఎంపిక చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఈ పథకం ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే మొదటి ప్రాధాన్యత అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇవ్వాలని, లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ ద్వారా పంచాయతీ కార్యదర్శి ఎంపిక చేయాలని వారు కోరారు. అర్హులైన పేదలకు కాకుండా అనరుహులను ఎంపిక చేసినట్లయితే పేదలతో కలిసి ఆయా గ్రామాలలో, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

## సమ్మర్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలి

*చిలుకూరు మే 5 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుటకు తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుండి 15 రోజులపాటు ప్రతి మండలంలో రెండు క్యాంపులను పోవడానికి ప్రభుత అనుమతి మంజూరు చేసిందని మండల విద్యాశాఖ అధికారి ఎం గురవయ్య అన్నారు చిలుకూరు మండలంలో జడ్పీహెచ్ఎస్ రామాపురం మరియు జడ్పీహెచ్ఎస్ బేతవోలు గ్రామాలలో సమ్మర్ క్యాంపులను నిర్వహించబడునని ఆయన తెలిపారు ఈ క్యాంపులో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులు తమ పేర్లను సంబంధిత ప్రధానోపాధ్యాయులకు ఇవ్వవలసిందిగా కోరనైనది ఈ క్యాంపు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడును ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేయబడునని ఆయన తెలిపారు

## ఎస్సైకి ఘన సన్మానం



*మునగాల మే 5 ప్రభాతవార్త*

మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ కు కాంగ్రెస్ నాయకులు గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విధి నిర్వహణలో నిజాయితీగా రోడ్డు ప్రమాదాల నివారణ డ్రగ్స్ రహిత మండలంగా ఉండటం కోసం యువత చెడు మార్గాలు పట్టకుండా వారికి సూచనలు సలహాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో రాజకీయాలతీతంగా పనిచేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ ఇస్మాయిల్, మంద ఏసుపాదం, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## బహిష్కరించాలని వినతి

*నడిగూడెం, మే 5, ప్రభాతవార్త:*



భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయలను బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి నాయకులు సోమవారము డిప్యూటీ తాసిల్దార్ బానోత్ ఇందిరా ప్రియదర్శిని వినతి పత్రం అందజేశారు. పహాల్గంలో ఉగ్రవాదుల దాడి అనంతరం కేంద్ర ప్రభుత్వము దాయాది దేశమైన పాకిస్తాన్ పై కఠిన ఆంక్షలు విధించిందని మండల బిజెపి అధ్యక్షుడు బండారు వీరబాబు యాదవ్ అన్నారు. దేశంలో ఉంటున్న పాకిస్తాన్ జాతీయ అందర్నీ బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం మండల బిజెపి ఉపాధ్యక్షుడు మూల బిక్షం రెడ్డి నాయకులు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## కుల గణన పై విస్తృత ప్రచారం

*నడిగూడెం, మే 5, ప్రభాతవార్త:*

దేశంలో జన గణన తోపాటు కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వము తీసుకున్న నిర్ణయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రచారం చేసేందుకు బిజెపి నాయకులు సిద్ధమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ నిర్ణయించడంతో గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బిజెపి నాయకులు ప్రచార బాట పట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వము తీసుకున్న నిర్ణ యము చారిత్రాత్మకమని స్వాతంత్రం వచ్చిన తర్వాత మొదటిసారిగా కుల గణన చేస్తున్న విషయాన్ని ప్రజలకు బిజెపి నాయకులు తెలియజేయనున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగనన చేసే అవకాశం ఉన్నప్పటికీ చేయలేదని ప్రజలకు వివరించనున్నారు. కుల గణన అంశము కేంద్ర ప్రభుత్వము పరిధిలో ఉన్నందున కేంద్ర ప్రభుత్వమే చేయాలని బిజెపి నాయకులు స్పష్టం చేశారు. ఈ గణన చేసే ఘనత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో కులగనన చేసేందుకు కేంద్ర ప్రభుత్వము ముందుకు రావడం కారణమని తాము చేసిన కుల గణనకు స్పందన వచ్చిన నేపథ్యంలో కేంద్రం నిర్ణయం తీసుకుందని చేస్తున్న ప్రచారాన్ని బిజెపి నాయకులు గ్రామాల్లో తిప్పికొట్టేందుకు ప్రజలకు తెలియపరిచేందుకు సిద్ధమయ్యారు. కుల సంఘాలతో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేయించే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. జిల్లాల స్థాయిలో సమావేశాలు కూడా నిర్వహించి ఈ అంశాన్ని పెద్ద ఎత్తున ప్రచారము చేసేందుకు బిజెపి అధిష్టానము చర్యలు తీసుకుంటుంది. పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతుంది.

## దుక్కులు దున్నుతున్న రైతన్నలు

*నడిగూడెం, మే 5, ప్రభాతవార్త:*



మండలంలో వానాకాలం సాగులో భాగంగా రైతులు లోతు దుక్కులు దున్నటం ప్రారంభించారు. ట్రాక్టర్లతో లోతు దుక్కులు దున్నడంతో క్రిమి కీటకాలు నశించి పంట దిగుబడి పొందవచ్చని రైతులు అంటున్నారు. ఒకటి రెండు వర్షాలు కురిసిన తర్వాత తిరిగి దుక్కులు మరోసారి దున్నుతారు. ఇప్పటికే వ్యవసాయ భూములకు మట్టి తోలించారు. పెంట కూడా తరలించారు. భూమి గట్టి పడే విధంగా చర్యలు తీసుకున్నారు. లోతు దుక్కులు దున్ని వానాకాలంలో అధిక దిగుబడి సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని రామాపురం, తెల్లబెల్లి, రత్నవరం, శ్రీరంగాపురం, చాకిరాల, బృందావనపురం, నడిగూడెం తదితర గ్రామాలలోఈ దుక్కులు దున్నుతున్నారు. యంత్రాల సహాయంతో దున్నుతు న్నప్పటికీ లోతుగా దున్నిన కారణంగా ప్రయోజనాలు కలుగుతాయని రైతులు అంటున్నారు. వానకాలం విత్తనాలను అందుబాటులో ఉంచే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని రైతులకు కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వానాకాలం పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఎన్ని ఎకరాల్లో పంటలు సాగు చేస్తారు లెక్కలు తేల్చారు. సబ్సిడీపై విత్తనాలను ఇవ్వాలని రైతుల కోరుతున్నారు.

# కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

*భువనగిరి ,మే 5 ప్రభాతవార్త :*

రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మండలం పరిధిలోని శేరిగూడ భద్రయపల్లి లో శ్రీబీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో ..ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.బీర్ల అయిలయ్య తో పాటు మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్ , రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేశం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న బీర్ల అయిలయ్య కు కార్యనిర్వాహకులు డప్పు డోళ్ల తో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.



# మీ గ్రామాల వద్దకే రెవెన్యూ సిబ్బంది


## కలెక్టర్ ఎం . హనుమంతరావు

*ఆత్మకూ ర్(ఎం), మే 5ప్రభాతవార్త :*



జిల్లాలో భూభారతి చట్టం అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఆత్మకూర్ (ఎం) మండలం ఎంపిక జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు అన్నారు సోమవారం ఆయన రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి గ్రామాలలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూభూ సమస్యలకు ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన భూభారతి (ఆర్ ఓ ఆర్ చట్టం) అమలులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఆత్మకూర్ (ఎం )మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని, రెవెన్యూ సదస్సులో ముందుగా ఆ గ్రామంలోని భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రిజిస్ట్రేషన్, మార్పులు చేర్పులు, ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే మీ గ్రామంలోనే మీ ఇంటి దగ్గరకే వచ్చి రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కరిస్తారన్నారు. భూ భారతి లో దరఖాస్తు పెట్టుకుంటే భూ భారతి రైతులు అర్జీతోపాటు పాస్ పుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని, అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోనే పరిశీలించి ,కోర్టు పరిధిలో ఉన్న అర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. గ్రామానికి సంబంధించిన పూర్తి రెవెన్యూ దస్త్రాలను తీసుకొని గ్రామాల్లోకి అధికారుల బృందం వస్తుందన్నారు. సమస్య యొక్క దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. తీసుకున్న ప్రతి అర్జీని కంప్యూటర్లో నమోదు చేసి రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. తీసుకున్న అర్జీలను అదే రోజు గ్రామంలో పరిశీలించి అవసరం అయితే క్షేత్రస్థాయిలో విచారిస్తారన్నారు. వివాదాలు లేని అర్జీలను పరిశీలించి రెవెన్యూ దస్త్రాలను ప్రక్షాళన చేసి పరిష్కార పత్రాలను జూన్ 2వ తేదీ న అందజేస్తారన్నారు. భూ భారతి సేవలు గ్రామంలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.గ్రామ రెవెన్యూ సదస్సులలో ఆర్డీవో కృష్ణారెడ్డి, ఇంచార్జి తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి వార్త



# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

*రామన్నపేట,మే5 ప్రభాతవా*



విద్యార్థులు తాము ఎంచుకున్న విషయాలను ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, ఉన్న ఊరుకు మంచి పేరు తేవాలని రామన్నపేట మండల విద్యాశాఖాధికారిణి గవ్వ జ్యోతి కోరారు. సోమవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించి మాట్లాడారు.రామన్నపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థినులు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ కాలేరు శ్రేష్ట సీ.ఈ.సి మొదటి సంవత్సరంలో , కాలేరు నందిని ఎం. ఎల్ .టి మొదటి సంవత్సరంలో, కాలేరు వర్షిత ఈ.టి మొదటి సంవత్సరంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి జిల్లా కలెక్టర్ హనుమంతరావుచే ఘనంగా సన్మానించబడడం రామన్నపేట మండలానికి గర్వకారణమని కొనియాడారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మండలంలోని ఇతర విద్యార్థులు తమ తమ సబ్జెక్టులలో రాణించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం ప్రతిభను చాటిన ముగ్గురు విద్యార్థినులు శ్రేష్ట, నందిని, వర్షితలను, వారి తల్లిదండ్రులను గవ్వ జ్యోతి అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, మెసెంజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ను కలిసిన అభినయ శ్రీనివాస్

*మోత్కూర్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు సాయి అమెరికా ఫౌండేషన్ వారి గద్దర్ ఐకాన్ 2024 అవార్డు పొందిన మోత్కూర్ మున్సిపాలిటీ గ్రామం మోత్కూరు మున్సిపాలిటీ చెందిన ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ కళ శ్రీనివాస్ సోమవారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సోమవారంమర్యాదపూర్వకంగా కలిశారు. అభినయకళా శ్రీనివాస్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ చిన్ననాటి నుండే ఆటపాట రచయితతో మోత్కూర్ ప్రాంతంలో అభినయ కళా సమితి వేదిక ద్వారా ఈ ప్రాంత ప్రజల పాఠకుల మనల్ని పొందాను. నన్ను నన్నుగా గుర్తించి గద్దర్ ఐకాన్ 2024 అవార్డు పొందినందుకు సంతోషంగా ఉందని ఆయన తెలిపారు ఎన్ని అవార్డులు పొందిన నాపై బాధ్యత మరింత పెరిగిందని ఆ బాధ్యత సరియాప్పంగా నిర్వహించి మోత్కూర్ ప్రాంతానికి సరియైన గుర్తింపు తీసుకొస్తాను తెలిపారు. పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కలిసి కలలకు గేయ రచయితగా మరింతగా పదును పెట్టి సంఘం ప్రజల మార్పు కోసం కృషి చేస్తానని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మజ్జిగ పంపిణీ



*బీబీనగర్, మే 5 ప్రభాతవార్త:*

మండలంలోని బ్రాహ్మణపల్లి, బట్టుగూడెం, చిన్న రావులపల్లి పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సందీప్ గౌడ్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ ప్యాకెట్లను సోమవారం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యాం గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గద్దం బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి ఎంపీఓను ఏర్పాటు చేయాలి

*బీబీనగర్, మే5 ప్రభాతవార్త:*

బీబీనగర్ మండలం కు పూర్తిస్థాయిలో ఎంపీఓ ను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సామల ప్రవీణ్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ప్రస్తుతం ఇంచార్జి ఎంపిఓ గా పోచంపల్లి మండలంతోపాటు బీబీనగర్ మండలంలో కొనసాగడం వల్ల పూర్తిస్థాయిలో గ్రామాల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఎంపీఓ గా ఉంటూ ఓ గ్రామానికి ప్రత్యేక అధికారిగా కూడా కొనసాగుతున్నారని ఆ గ్రామంలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. బీబీనగర్ మండలానికి పూర్తిస్థాయిలో ఉండే ఎంపీవోను నియమించాలని కోరారు.

# మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

*వలిగొండ మే 5 ప్రభాతవార్త:*



దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోదీ బిజెపి పాలనపై ఛిమేదేఖి అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు.సోమవారం మండల పరిధిలోని సంగం గ్రామంలో మే డే ని పురస్కరించుకొని సిపిఎం జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ భారత స్వాతంత్ర పోరాటానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిందని, అదేవిధంగా భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలకు అనేక హక్కులు అవకాశాలు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే కుట్రలు చేస్తుందని, విపరీతంగా ధరలను పెంచుతూ కార్పొరేట్లకు లాభం వచ్చే విధంగా పేదలపై తీవ్రమైన భారాలు వడే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. మరోవైపు ప్రజల్లో కులమత వైశాల్యాలను సృష్టిస్తూ ప్రజలను విభజించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రజలు ఐక్యంగా ఉండి బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తిరగబడేందుకు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, పన్నాల పాండు రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, చేగురి నరసింహ,కేసాని మల్లేశం,సిఐటియు నాయకులు ఎల్లంకి బాలయ్య, సింగిరెడ్డి బాల్ రెడ్డి,పొట్ట మల్లయ్య, సు ర్కంటి యాదిరెడ్డి, కీసరి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ

చండూరు,5మే,ప్రభాతవార్త:

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు.మండల పరిధిలోని కస్తాల, చండూరు,గుండ్రపల్లి,బంగారిగడ్డ,పుల్లెంల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా దోటి నారాయణ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని





సూచించారు.ప్రభుత్వం సన్నరకాలకు 500రూపాయల బోనస్ చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తుందన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.అదేవిధంగా నిర్వాహకులు త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. అంతకుముందు ఆయన రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు .కేంద్రాలలో ప్రధాన సమస్య అయిన కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించ డానికి అవసరమైన లారీలు రావడంలేదని,రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన ఆయనలారీ కాంట్రాక్టర్లతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడి,కొనుగోలు కేంద్రాలకు లారీలను తప్పనిసరిగా పంపించాలని,సెంటర్‌లో నిల్వ ఉన్న ధాన్యాన్ని త్వరగా లారీలలోకి ఎక్కించాలని అన్నారు.దీంతో వారు రెండు రోజుల్లో ధాన్యాన్ని పూర్తిగా తీసుకెళతామని హామీ ఇచ్చారు.మండలానికి అవసరమైన 60 లారీలను త్వరగా ఏర్పాటు చేసి ధాన్యాన్ని పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,డైరెక్టర్లు భూతరాజు ఆంజనేయులు,తలారి నరసింహ,నలపరాజు రామలింగయ్య,నాయకులు కురుపాటి గణేష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం బాగుకోసం నడక శ్రేయస్కరం

మంథని ప్రభాతవా ర్త



ప్రస్తుతం మానవ జీవన శైలిలో వస్తున్న మార్పులు, తగ్గుతున్న శారీరక శ్రమ, ఆహార అలవాట్లు అనేక రుగ్మతలకు దారి తీస్తున్నాయని, ప్రతీ రోజు కనీసం అరగంట నడక ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కారంమని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. సోమవారం వాకార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల్లో ఆరోగ్యం పట్ల మరింత చైతన్యం పెరిగిందని, నడక, యోగా, వ్యాయామంపై అత్యధికులు ఆసక్తి చూపుతున్నారని క్రమం తప్పకుండా రోజూ నడిస్తే మధు మేహం వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు. అలాగే మధుమేహ ఉన్నా సరే గ్లూకోజు అదుపులో ఉంటుందని, అధిక రక్తపోటు, గుండె, క్యాన్సర్ సమస్యలు తదితర ముప్పును తగ్గిస్తుందని, శరీర బరువును నియంత్రిస్తుందని, మానసిక ఒత్తిడి, నిద్రలేమిని అధిగమించవచ్చునని, జీవ క్రియలను మెరుగుపర్చుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షి త్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ వాకర్స్, జర్నలిస్టులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, కొమరోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి గంధం ఆంజనేయులు, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు,గెజిటెడ్ అధికారుల సంఘం సంస్కృతిక కార్యదర్శి రావుల తిరుమల్, సహాయ కార్యదర్శి తాటి సమయ్య గౌడ్, కోశాధికారి సిలివేరి సతీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కోమురోజు మారుతి బర్ల సంపత్, బాసాని సాగర్, రాజిరెడ్డి హరిష్, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుం టు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

మండలం పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఉచిత పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల మండలం కండ్లపల్లి చర్లపల్లి గ్రామంలో సోమవారం 49 తెల్ల జాతి పశువులకు 90 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఇట్టి కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి



పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసు పావాని వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు గంగాధర్ విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు




## ఆపద సమయంలో అండగా సీఎం సహాయ నిధి



మునుగోడు మే 05 ప్రభాత వార్త

ఆపద సమయంలో బాధితులకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మునుగోడు పట్టణానికి చెందిన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు మాట్లాడుతూ వివిధ అనారోగ్య కారణాలవల్ల ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు సీఎం సహాయ నిధి ఎంతో ద్రోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు మిర్యాల వెంకన్న, పందుల నరసింహ, మాజీ ఎంపీటీసీలు పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య,నాయకులు సాగర్ల లింగుస్వామి, ఎండి అన్వర్, సింగం గిరి, పందుల నరసింహ, జిట్టగోని సైదులు, గ్రే గౌరీ, దుబ్బ రవి, దుబ్బ ప్రభాకర్, ఈద పవన్, ఉడుత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టు కింద నకిరేకల్ మండలం ఎంపిక



ప్రభాతవార్త నకిరేకల్ మే 5

రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం అమలుకు ముహూర్తం ఖరారు అయింది, పైలెట్ ప్రాజెక్టు కింద నకిరేకల్ మండలాన్ని ఎంపిక చేశారు,కాగా చట్టం అమలుకు సంబంధించిన కార్యక్రమాన్ని నేడు బొల్లారం తేట కుంట, గ్రామాల్లో నిర్వహించారు, ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు అయితే ఈ చట్టం అమల్లోకి వస్తే చాలా వరకు భూ సమస్యలు తీరుతాయని రైతులు ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు,పాల్గొన్నారు.

## న్యాయమూర్తి అకాల మృతికి బార్ అసోసియేషన్ సంతాపం

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజి ప్రియదర్శిని హఠాన్మరణం న్యాయ వ్యవస్థకు తీరని లోటని గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ అన్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజి ప్రియదర్శిని హఠాన్మరణంకు సంతాపంగా గోదావరిఖని బార్ అసోసియేషన్ సోమవారం సభను నిర్వహించింది. సభ ప్రారంభంలో జస్టిస్ ప్రియదర్శినిని స్మరిస్తూ న్యాయమూర్తులు, న్యాయవాదులు నివాళి అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. ఈ సంతాప సభలో అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాస రావు, సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, జూనియర్ సివిల్ జడ్జిలు నల్లాల వెంకట సచిన్ రెడ్డి, వెంకటేష్ దుర్వ, కుమారి స్వారీక, బార్ ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, జాయింట్ సెక్రటరీ ముచ్చుకుర్తి కుమార్, క్రీడా సంస్కృత కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఉమర్, సభా, గాదె శ్రీలత తదితరులున్నారు.

# పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 5

క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర బీజేవైఎం మాజీ కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నార్కట్పల్లి మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన బిజెపి మండల అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్ యాదవ్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడు నడింపల్లి శ్రవణ్ ల ను ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలను నాయకులని కోరారు. వచ్చే ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీ ఎంపీటీసీ జడ్పిటిసి ఎలక్షన్లో పోటీ చేసి ఘన విజయం సాధించాలని ప్రతి ఒక్కరు పార్టీ గెలుపుకు పని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కొరివి



శంకర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్ ,వడ్డగోని రామలింగం, నోముల నాగరాజు, పంజాల శేఖర్ , రూపని సతీష్, ఏర్పుల పరమేష్,పాలకుర్తి రమేష్, పామునుగుండ్ల శివ, చెదురుపల్లి ప్రవీణ్, రావుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.




# లింగమంతుల స్వామి, గంగ భవాని తల్లి,పెద్దమ్మ తల్లి,ఆకు మంచమ్మ తల్లి పండుగ మహోత్సవం

ప్రభాతవార్త నకిరేకల్ మే 5



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో యాదవసంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గుడిలో పెద్దగొల్ల చింతల వీరయ్య యాదవ్,గుడి చైర్మన్ చింతల సైదులు యాదవ్ కుల సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం, అనంతరం యాదవసంఘం సభ్యులందరు కలిసి ఎమ్మెల్యేతో సహా అతిథులందరిని శాలువాలతో సన్మానించారు,ఈసందర్భంగా యాదవసంఘం సభ్యుల కోరిక మేరకు ఎమ్మెల్యే గుడికి ప్రహరిగోడ కట్టిస్తానని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో పాస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు,పాస్ డైరెక్టర్ బచ్చుపల్లి బుజంగరావు, గొద్దేటి సైదులు యాదవ్ ,పాలసంఘం చైర్మన్ చింతల ముత్తయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ చింతల శ్రీను యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పూల శ్రీకాంత్, సోమయ్య,బచ్చుపల్లి కిషన్ రావు,బచ్చుపల్లి వెంకట్రావు, ,నకిరేకంటి అంజయ్య,పాక సత్తయ్య యాదవ్,,గాధరి రాఘవులు, రాచమళ్ళ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి






నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 5

మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సోమవారం నాడు యాదన్న పల్లె రుచుల హోటల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ యజమాని కల్లూరి కిరణ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ముందుకు సాగాలని అన్నారు. ఎల్లారెడ్డిగూడెం హైవే పైన యాదన్నపల్లె రుచుల హోటల్ లో భోజనం అందరికీ అందుబాటులో ధర తక్కువకి రుచికరంగా ఉంటుందని అన్నారు. పేదలకు బాటసారులకు తక్కువ ధరకే రుచికరమైన భోజనం పెట్టడమే మా ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి యాదమ్మ, కల్లూరి సుందర్, దండు రవి, గద్దపాటి వెంకన్న, తీగల బాలస్వామి, కల్లూరు మనోజ్,శివ, శ్రీను, పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి ,సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నార్కెట్పల్లి ప్రభాతవార్త మే 5

మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగానకిరేకల్ పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ మరియు కళ్యాణ లక్ష్మి ‌ ్మ చెక్కులు పంపిణీ కార్యక్రమం ఉంటుంది కావున మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు తీసుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య కాంగ్రెస్ నాయకులకు విజ్ఞప్తి చేశారు.

# నకిరేకల్ మండల అధ్యక్షుడిగా నిమ్మల శంకర్ గౌడ్



నకిరేకల్ .ప్రభాతవార్త మే 05

నకిరేకల్ మండలంలో తెలంగాణ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అటువంటి సమావేశంలో నకిరేకల్ మండల నూతన ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నిమ్మల శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నోముల సైదులు యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాధగోని సైదులు గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు ఉపేందర్, రాకేష్, నరసింహారావు, నరేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకై పోరాడుదాం

నకిరేకల్, ప్రభాతవార్త .మే0 5



మే డే సందర్భంగా నెల్లిబండ, నోముల గ్రామాలలో పార్టీ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎర్రజెండాలను ఎగురవేయడం జరిగినది నెల్లిబండ గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి లక్ష్మీ ్మ నరసయ్య , నోముల గ్రామములో పార్టీ సీనియర్ నాయకుడు దిండిగాల లక్ష ్మయ్య జండా ఆవిష్కరణ చేసినారు పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కార్మికులు ఎనిమిది గంటల పని దినాల కోసం ఎంతోమంది కార్మికుల ప్రాణత్యాగమే మేడే ఎన్నో పోరాటాల ఫలితంగా ఏర్పాటైన కార్మిక చట్టాలను అమలు చేయడంలో పాలక పక్షాలు విఫలమై_నాయి కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలం బిస్తుందిఈ నిర్ణయాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో యానాల కృష్ణారెడ్డి మరియు పార్టీ మండల కమిటీ సభ్యులు ఎరకలి అంజయ్య యానాల వెంకట రంగారెడ్డి మర్రి వెంకటయ్య పార్టీ సీనియర్ నాయకులు లెగిసెట్టి శ్రీనివాసులు గ్యార సైదులు మాచర్ల బిక్షం పాషా వెంకటయ్య సత్యనారాయణ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# నిషేధిత ప్లాస్టిక్ ను వాడరాదు

చిట్యాల, మే 5, ప్రభాతవార్త



నిషేధిత ప్లాస్టిక్ ప్లాస్టిక్ కవర్లను వాడరాదని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు షాపులలో నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలను ము న్సి పల్ సిబ్బంది తనిఖీ లు చేపట్టారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడుతున్న పలు దుకాణదారులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మెడబోయిన శ్రవణ్ కుమార్, వార్డు ఆఫీసర్ సురేష్ , సానిటరీ జవాన్ ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ఇండ్లుగా మారుస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, మే 5, ప్రభాతవార్త

ప్రజాస్వామికంగా, ఇందిరమ్మ ఇండ్లకమిటీల ద్వారా, గ్రామసభల ద్వారా ఇందిరమ్మ ఇండ్లను వాటి యొక్క లబ్ధిదారులను నిర్ణయిస్తామని ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రకటనలన్నీ వచ్చి అబద్దాలని, ఇందిరమ్మ ఇండ్లను అన్నింటిని కాంగ్రెస్ గ్రామ నాయకులు చెప్పే వారికే కేటాయించి, ఇందిరమ్మ ఇండ్ల లిస్టులను, కాంగ్రెస్ ఇండ్ల లిస్టులుగా మార్చిన మండల స్థాయి అధికారుల పైన విచారణ జరిపి, రాష్ట్రస్థాయి ఉన్నతా ధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకువాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని, లేనిచో గరిష్ట స్థాయిలో అర్హులైన గుడిసెల్లో నివసి స్తున్న, ఆర్థిక స్తోమత లేని పేదలందరినీ సమీకరించి, మరొక్క మారు జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సోమవారం ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో విజయలక్ష్మి ‌ ్మకి వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో వర్కల్ గోపాల్, ఉయ్యాల లింగస్వామి గౌడ్, నాగిళ్ల యాదయ్య, బర్రె సంజీవ, ఆవుల నరసింహయాదవ్, మాధ గోని పద్మ, గుణగంటి అండాలు, ఉయ్యాల ధనమ్మ, ఆవుల సునీత, పంగరెక్క కృష్ణ య్య, పంగరెక్క లలిత, గుణగంటి సైదులు గౌడ్, లింగ స్వామి గౌడ్, కొత్త మల్లేష్ గౌడ్, కొత్త ఈశ్వరమ్మ, గుణగంటి వెంకన్న గౌడ్

# మణెమ్మ మృతి పట్ల సంతాపం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 5



నార్కట్పల్లి పట్టణానికి చెందిన ఆశా వర్కర్ సామజానికె తల్లి గాలి మణమ్మ సోమవారం అకాల మరణం చెందినారు. ఆమె మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు. మండల మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మణెమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఆయన వెంట స్థానిక నాయకులు జనగా కనకయ్య, తెలుసూరి నరసింహ,సర్వర్ బాయ్, మేడబోయిన రాంబాబు, లింగాల రాములు,చావల లింగస్వామి,లింగాల రమేష్, లింగాల వీరయ్య,దూదిమెట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మేడే ఉత్సవాలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 5




మండలంలోని శేరిబా యిగూడెం గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 139వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. శాఖ కార్యదర్శి అలుగుబెల్లి లింగారెడ్డి జెండా ఆవిష్కరించారు. పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ.అమెరికాలోని చికాగో నగరం లో ఎనిమిది గంటల పనిదినం కొరకు మొదలైన కార్మికుల పోరాటం ప్రపంచం మొత్తానికి పాకి 1886 లో ఎంతో మంది కార్మికుల త్యాగాలఫలితంగా విజయం సాధించ్చిది మన దేశములో కేంద్ర ప్రభుత్వం నాలుగు నల్ల కార్మిక చట్టాలను తీసుకోచ్చి కార్మికుల జీవితాలతో అట లాడుతుంది లేబర్ కోడ్ ను నల్ల చట్టాలను తక్షణమే రద్దు చెయ్యాలని ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని పోరాడి హక్కులను సాధించు కోవాలని పిలుపు నిచ్చారు. అంతేకాకుండా ఈ నెల 20వ తేదిన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు,కర్షకులు, రైతులు, ప్రతి ఒక్కరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వం మీద పోరాటం చేయవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శంకర్, దండు రవి,బోల్లెదు సైదులు, శాఖ సహాయ కార్యదర్శి వీరేనేని శంకరరావు, శ్రీను,పులిపెల్లి రాఘవరెడ్డి,ఆదిరెడ్డి, చలపతి రెడ్డి, భగవంతు రెడ్డి, వెలిదండ వెంకటరెడ్డి, పులిపిల్లి వెంకటరెడ్డి, సింహం, శాఖ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి



*ఏప్రిల్ 5 ప్రభాత వార్త*

తిప్పర్తికార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారుసోమవారం నర్రా రాఘవరెడ్డి భవన్ లో సిఐటియు మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల కారణంగా పేద ప్రజల జీవితాలు అతనివుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను ప్రతితను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఐఎన్టీయూసీ,ఏఐటియుసి, సిఐటియు, బిఆర్టియు, టియుసిఐ, ఐఎఫ్టియు, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి,ఏఐయుటియుసి, కేంద్ర రాష్ట్ర ఉద్యోగ సంఘాల అసోసియేషన్లు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. కార్మికులు ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ నాయకులు మంత్రాల మంగమ్మ కంచర్ల జానయ్య పాలడుగు చంద్రయ్య గంటేకంపు పర్శరాములు బోల్లెద్దు నాగయ్య లింగయ్య యాదయ్య సైదులు తదితరులు ఉన్నరు

# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### భావితరాలకు మార్గదర్శకులు కావాలి క్రిష్ణవేణి

### టాలెంట్ స్కూల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి

*దేవరకొండ, మే 05, ప్రభాతవార్త:*



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షి ంచారు. సోమవారం అత్యధిక మార్కులు సాధించిన వరుణ్ 565, కీర్తి శ్రీ 564, తహియా ముబాషీరా562, స్ఫూర్తి 562, యుతికా రెడ్డి 562, సాహితి 556, గోవిందు 555, ఆదిశ్వే తాపాటిల్ 555, 8 మంది విద్యార్థులను సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పదో తరగతి లోని విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కావాలని ప్రత్యేకంగా కృషి చేశామని, అందుకోసం తీసుకున్న చర్యలతో ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేశామన్నారు. భావితరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. పదో తరగతి తర్వాత విద్యార్థులకు మంచి కెరీర్ ను ఎంచుకునేందుకు పోటీ పరీక్షలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ రఘువీరా చారి, రాజ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పల్లె దవఖానా ఎప్పుడూ మూతేనా

### వార్త ఎఫెక్ట్

### స్పందించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ కళ్యాణ్ చక్రవర్తి

### శాఖ పరంగా ఏఎన్ఎంకు మెమో జారీ

### .ఎన్ని మెమోలు జారీ చేసినా మారని ఏఎన్ఎం పని తీరు

*చింతపల్లి,5మే,ప్రభాతవార్త:*



వార్త

04 May 2025 - Page 9

పల్లె దవాఖానా ఎప్పుడూ మూతేనా-తెరుచుకోని పల్లె దవాఖానాలు

.గ్రామీణులకు అందని వైద్యం
..లక్షల్లో జీతాలు, విధులకు
వారానికి ఒకటి, రెండుసార్లు
...పల్లె దవాఖానాలపై
అధికారుల పర్యవేక్షణ కరువు

చింతపల్లి మండలం విటి నగర్ పిహెచ్సి పరిధిలోని పోలేపల్లి రాంనగర్ పల్లె దావఖానలో అసలు వైద్యులు లేకపోవడంతో మూసిన తలుపులు తెరవడంలేదు.దీంతో పల్లె ప్రజలు చిన్నపాటి జ్వరం,అస్వస్థతలకు విటి నగర్ ఆసుపత్రికి పరుగులు తీయాల్సి న పరిస్థితి ఏర్పడుతోందని,హైద్రాబాద్ మహానగరం నుండి రాకపోకలు ఉండటంతో వారానికి ఒకటి రెండు సార్లు ఏఎన్ఎం వస్తూ పోతున్నారని శనివారం వార్త శీర్షికలో "పల్లె దవాఖానా ఎప్పుడూ మూతేనా..."అనే కథనానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ కళ్యాణ్ చక్రవర్తి స్పందించారు. సోమవారం పోలేపల్లి రాంనగర్ పల్లె దావఖానను ఆయన ఆకస్మిక తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించారు.విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఏఎన్ఎంకు మెమో జారీ చేయాలని విటినగర్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణకు ఆదేశాలు జారీ చేశారు.విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తూ దావఖానాలకు వచ్చే రోగులపట్ల సత్ప్రవర్తన లేకుండా నాణ్యమైన వైద్యం అందించని ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.పల్లె దావఖానా తనిఖీల్లో కాలం చెల్లిన మందులు కుప్పలు కుప్పలుగా దొరికాయని సమాచారం. ఇప్పటికే పోలేపల్లి రాంనగర్ ఏఎన్ఎం పలు చోట్ల విధులు నిర్వహించిన మెమోలు ,సరెండర్లు చేసినా తన తీరు మార్చుకోని ఉద్యోగిపై జిల్లా వైద్యాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు తావిస్తున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.పోలేపల్లి,రాంనగర్ తక్కెలపల్లి,బోటిమీదితండా గ్రామస్తులు ఈ ఏఎన్ఎం మాకు వద్దుంటూ,తన విధులు సక్రమంగా నిర్వహించకుండా తమపైనే వితండవాదం చేస్తున్నారని జిల్లా వైద్యాధికారికి వినతి పత్రం అందజేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.వారి వెంట విటినగర్ వైద్యాధికారి వంశీకృష్ణ ,హెచ్ఓ వివి చారి,వైద్య సిబ్బంది ఉన్నారు.






## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

## అన్నదాతల కు అవగాహన సదస్సు

*నిడమనూరు ప్రభాతవార్త మే5*

నిడమనూరు మండలం బంకాపురం గ్రామంలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.. అన్నదాతలకు అవగాహన సదస్సులు ల లో భాగంగా ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధన స్థానం కంపా సాగర్ పరిశోధన శాస్త్రవేత్తల బృందం రైతులకు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది... తక్కువ యూరియాను వాడండి సాగు ఖర్చును తగ్గించండ్బ్బ్బి..... అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి... రసీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్టపరహారాన్ని పొందండి. .. సాగు నీటిని ఆదా చేయండి భావితరాలను అందించండి .. పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయం పొందండి... చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి... పై అంశాలపై శాస్త్రవేత్తలు ఏ ఆర్ ఎస్ అధిపతివి. లింగయ్య మాట్లాడారు వ్యవసాయ శాస్త్ర వేత్త వి శ్రీధర్ నేల ఆరోగ్యం గురించి అపరాల సాగుపై అవగాహన కల్పించారు వ్యవసాయ శాఖ కార్యక్రమాలపై వాటి మార్పులపై అవగాహన రైతులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఏ డి ఏ వెంకట రవీందర్, మండల వ్యవసాయ అధికారి ముని కృష్ణయ్య, ఏ ఈ ఓ విజయ్ చంద్ర, ఉన్న పెద్ద వెంకటేశ్వర్లు, వీరభద్రరావు పంచాయతీ సెక్రెటరీ శరభారాణి, పాలిటెక్నికల్ విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో సత్తా చాటిన చైతన్య విద్యాలయం విద్యార్థులు

*దేవరకొండ, మే 05, ప్రభాతవార్త:*



పదో తరగతి ఫలితాల్లో పట్టణంలో ఉన్న చైతన్య విద్యాలయం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. స్రవంతి 562, పురుషోత్తం 538, ప్రవీణ్ 535, నందిని 525, సంగీత 508, మార్కులు సాధించడం జరిగిందని సోమవారం ప్రిన్సిపాల్ పులిజాల లక్షి ్మ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ సంవత్సరం పదో తరగతి లోని విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కావాలని ప్రత్యేకంగా కృషి చేశామన్నారు. పదో తరగతి తర్వాత విద్యార్థులు మంచి కెరీర్ ను ఎంచుకొని, భావితరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు మంచి మార్కులు సాధించిన 5 మంది విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తదితరు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు

*చింతపల్లి,5మే,ప్రభాతవార్త:*

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంవల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని నాంపల్లి సర్కిల్ సిఐ రాజు అన్నారు.మండల పరిధిలోని రోటిగడ్డతండాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సిఐ రాజు,చింతపల్లి ఎస్ఐ యాదయ్య సోమవారం ప్రారంభించారు. అదేవిదంగా గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని, సిసి కెమెరాలవల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదాలు,దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.గ్రామాలలో సీసీ కెమెరాలను గ్రామ పెద్దలు,దాతల సహకారంతో ఏర్పాటు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రోటిగడ్డతండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ పద్మ పూల్సింగ్ నాయక్,చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నర్సింహారెడ్డి,మాజీ ఎంపిటిసి కాసారపు మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హరిప్రసాద్,కైలాస్,గ్రామ పెద్దలు,యువకులు,మహిళలు పాల్గొన్నారు.

## అభినందనీయుడు పెద్ది బాల నరసింహగౌడ్: మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



కట్టంగూర్, మే 5, ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాలకు సేవా కార్యక్రమలే లక్ష్యంగా పనిచేస్తూ, పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహగౌడ్ అభినందనీయుడు అని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం కట్టంగూర్ మండల కేంద్రంలో మండల టిఆర్ఎస్ నాయకులు, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాల నరసింహగౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ పెద్ది ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి పేదల మన్నలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ తినిపించి బాలనర్సయ్య గౌడ్‌కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తరాల బలరామ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా, మాజీ వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, పామనగుండ్ల మాజీ సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి, దాసరి సంజయ్ కుమార్, అంతటి శ్రీను, వడ్డె ఏసి సైదిరెడ్డి, బీరెల్లి ప్రసాద్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జానీపాష, అంతటి గోపాల్, మేడి రాములు, నోముల వెంకటేశ్వర్లు, మల్లెబోయిన గోపి, రాచకొండ యాదయ్య, గోగు సైదులు, పోగుల సాయికుమార్, నర్సింగ్ రవి, జిల్లా యాదయ్య, శ్రీపాద రామకృష్ణ, చౌగోని జనార్దన్, పోగుల నర్సింహ్మా, చౌగోని సైదులు, ఐతగోని సైదులు, పొడిచేటి సైదులు, అంతటి నగేశ్, కల్లెం

## పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రీ....!!

ప్రభాతవార్త కేతేపల్లి మే 5

మండల పరిధిలోని అందరు రైతుసోదరులకు ఆధార్ తరహాలో రైతులకు 11 అంకెలతో విశిష్ట గుర్తింపు కార్డులు కేటాయించేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సూచన మేరకు ఫార్మర్ రిజిస్ట్రీ అను కార్యక్రమం నేటి నుండి ప్రారంభించబడినది, ఈ కార్యక్రమంలో 01.01.2025 నాటికి డిజిటల్ సైన్ అయిన ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం మరియు ఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి ఏఈఓ లను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ కొరకు నమోదు చేసుకోవాలి, కేంద్ర



ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో 11 అంకెలరైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్,ఇలాంటి ఇతర పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి కావున రైతుసోదరులకు తెలియజేయునది ఏమనగా మీ క్లస్టర్ పరిధిలోని ఏఈ ఓ లు వారి వారి క్లస్టర్లలోని గ్రామాలలో అందుబాటులో ఉంటారు, కావున రైతులు మీ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూమి పాస్ పుస్తకాలు అన్నీ తీసుకొని రావాలి, ఆధార్ లింక్ అయిన ఫోను నెంబరు తో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసుకోగలరు, రైతుల విశిష్ట సంఖ్యకు,రాష్ట్రంలో అమలయ్యే రైతుభరోసా, రుణమాఫీ పథకాలకు ఎలాంటి సంబంధం లేదు,వ్యవసాయ అధికారి పురుషోత్తం, విస్తరణ అధికారి బాలరాజు, రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ మల్లేష్ తీరు అభ్యంతరం: కురుమసంఘం నాయకులు

### కర్రె వెంకటయ్య, పేరపు రాములు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్సీ యేగ్గే మల్లేష్ తీరు తీవ్ర అభ్యంతకరమని కురుమ సంఘం రాష్ట్ర నాయకుడు కర్రె వెంకటయ్య, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పేరపు రాములు కురుమ, మాజీ జడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. సోమవారం గుట్టలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కురుమ ట్రస్టు బోర్డు చైర్మన్‌గా ఉండి డబ్బులు దోచుకుంటు న్నారని, మన్సూరాబాద్ లో కురుమ సంఘం సంబంధించిన హాస్టల్ భవనాన్ని లీజుకు ఇచ్చి డబ్బులు వసూలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. హాస్టల్‌లో విద్యార్థుల వద్ద నెలసరి పీజులు వసూళ్లకు పాల్పడుతున్నాడని తెలిపారు. కొమురవెల్లి లో కురుమ సత్రాలకు సంబంధించిన డబ్బుల లెక్కలుతేల్చాలని ప్రశ్నించారు. కురుమల కులసులను వాడుకుని పదవులు అనుభవించారే తప్ప కురుమ కుల స్తులకు ఆయన చేసిందేమీ లేదని దుయ్య బట్టారు. గుట్టలో ఉన్న చండీశ్వర భవనం పేరుతో తమ స్వంత భవనాలను నిర్మించుకు



న్నామని వారు చెప్పడం సరైంది కాదన్నారు. భవనం వద్ద కురుమ కులస్తులు రావొద్దని చెప్పడం అవమానంగా ఉందన్నారు. ఈ నెల 15 యాదగిరిగుట్టలో సమావేశం ఏర్పాటు చేసి కురుమ సత్రం నిర్మాణానికీ కమిటీ వేయను న్నామన్నారు. సమావేశానికి జిల్లా కురుమ కులస్తులు అందరిని ఆహ్వానిస్తున్నామన్నారు. గుట్టలో కురుమ సత్రం భవనం ఏర్పాటు పై చర్చించుకుంటామని అన్నారు. ఎమ్మెల్సీ యేగ్గే మల్లేష్ తీరు కురుమ కులస్తుల్లో అభ్యంతకరమని ఆరోపించారు. ఇన్ని రోజులుగా చండీశ్వర భవనం కురుమ కులస్తులు వినియోగించు కున్నామని, ఇప్పుడు ఆ భవనం కేవలం మా సొంత భవనమని చెప్పుకుంటూ, ఆ భవనం విక్రయిస్తామని చెప్పడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇదే విషయం గతంలోనే చెబితే నూతన కురుమ సత్రం నిర్మించుకునే వాళ్లమని అన్నారు. చండీశ్వర భవనం ప్రారంభోత్సవ సమయంలో కురుమ కులస్తులమంతా సంఘం నుంచి డబ్బులు ఖర్చు పెట్టుకుని వచ్చామని అన్నారు. కురుమ సంఘం భవనమే భావించామని అన్నారు. తీరా ఆ భవనం పై కురుమ కులస్తులను అనుమతి లేదని చెప్పడం బాధాకరమని అన్నారు. ఎగ్గే మల్లేష్ చేసిన ఘటనతో స్వామి దేవస్థాన పరిదిలో కురుమ కులస్తులకు భవనం లేకుండా పోయిందని విమర్శించారు. ఆలేరు లో దొడ్డి కొమురయ్య విగ్రహం నిర్మాణానికీ వెళ్లేందుకు వెళితే యేగే మల్లేష్ కురుమ కులస్తులు, దొడ్డి కొమురయ్య ను అవమాన పరిచే విధంగా మాట్లాడాడని తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆయన తీరు పై జిల్లా కురుమ కులస్తులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ సమావేశానికి పార్టీలకతీతంగా కురుమ కులస్తులు పాల్గొనాలన్నారు. పాత్రికేయుల సమావేశంలో ఆలేరు పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం కురుమ, కొన్నే మల్లేష్ కురుమ, మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, ఎంపీటీసీ బీర్ల మహేష్, నాయకులు సిద్ధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్ఎస్ఎస్ వేసవి శిక్షణ శిబిరం

గట్టుప్పల్,5మే,ప్రభాతవార్త:

వెల్మకన్నె గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకోసం ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిభిరం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ శిభిరంలో దాదాపు 40మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. బిజెపి మండల అధ్యక్షుడు రావుల యల్లప్ప మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారై సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారుతారన్నారు. చురుకుదనం అలవడి విద్యలో నైపుణ్యం పెంపొందించుకుంటారని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు నేర్పడం ద్వారా వారు భవిష్యత్తులో సజ్జన పౌరులుగా ఎదుగుతారని, నేటి బాలలే రేపటి పౌరులన్నారు. ప్రతి రోజు కార్యక్రమం సక్రమ నిర్వహణకు యువతీ యువకులు దెందె సత్యగణేష్, వనం వరుణ్, వనం నవదీప్, బండారి శ్రీశైలం, కందాల భరత్, దెందే భరత్, దోటి శ్వేత, రావుల షణ్ముఖులు కృషి చేస్తున్నారు.

## ప్రజల కోసం పని చేసేది కమ్యూనిస్టులు మాత్రమే



చిట్యాల, మే 5, ప్రభాతవార్త

కమ్యూనిష్టు లకు సీట్లు, ఓట్లు తగ్గినా, పదవులు, అధికారం లేకున్నా నిరంతరం ప్రజల కోసం పని చేస్తారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఎం జెండాలను నగేష్, అవిశెట్టి శంకరయ్యలు ఆవిష్కరించారు. కార్మక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాడాలని కోరారు. సిపియం నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి పాలమాకుల అర్జున్, నాయకులు చొప్పరి లింగయ్య, వంగూరి శంకరయ్య, పోతులూరి, గుండాల యాదయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, నర్సింహా పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మోటకొండూర్ మే 5 ప్రభాతవార్త



మ్తండలంలో ఐ కే పి,పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో కొనుగోల్లు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలో కొనుగోల్లు వేగవంతం చేయాలని సబ్ రిజిస్టర్ తహసీల్దార్ నాగ దివ్య అన్నారు. ఆమే సోమవారం మండలంలోని దిలావర్‌పూర్, ఇక్కుర్తి, మాటూరు గ్రామాలలో ఏర్పాటుచేసిన పి పి సి కేంద్రాలను పరిశీలించారు. గేట్ రిజిస్టర్, ట్యాబ్ ఎంట్రీని చేయాలని ఆదేశించారు కొనుగోలు కేంద్రాలలో రైతులకు మంచినీరు, నీడ సౌకర్యములు ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా సిబ్బంది చూడాలని ఆదేశించారు.

## లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడుదాం



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ బడా కంపెనీలకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు కుట్ర పన్నుతుందని అందులో భాగంగానే 44 కార్మిక చట్టాలను నాలుగు కోడు లుగా తీసుకువచ్చిందని కావున లేబర్ కోడెలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్ పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట మండలం బహుపేట యాసోజుగూడెం గ్రామాలలో పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 139వ మేడే వారోత్సవాలను పురస్కరించుకొని జండాలను ఆవిష్కరించారు. మేడే జరిగిన సభలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ మాట్లాడుతూ ... మోడీ ప్రభుత్వం దేశంలో కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేసే విధంగా లేబర్ కోడలను తీసుకువచ్చిందని విమర్శించారు. అడవి సంపదను కొల్లగొట్టుకుపోవడానికి అమాయక ఆదివాసి ప్రజల పైన దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. ఆపరేషన్ కగార్ పేరుతో కర్రెగుట్టలపై కేంద్ర సైనిక బలగాలు మావోయిస్టులపై ఆదివాసి గూడాలపై దాడులు చేస్తూ యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని విమర్శించారు. మావోయిస్టులతో చర్చలు జరిపి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని అన్నారు. కార్మికులు మోడీ అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అలాగే మే 20న దేశ వ్యాప్తంగా జరిగేసార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బెజడి కుమార్ మాట్లాడారు. ఐఎఫ్టియు జిల్లా నాయకులు పంజాల మురళి, భూష శ్రీశైలం, దారా భాస్కర్, ఎలగందుల సిద్ధులు, పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు భీమగోని అశోక్ ,గూడెం నరసింహ, పంజాల గోవర్ధన్, వెంకటేష్, నవీన్, సాయి, మధు, అరుణోదయ కళాకారులు శిఖిలం కుమారస్వామి, ఇక్కిరి శ్రీను, ఆర్. ఉదయ్ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

# క్రీడాకారులు ఉచిత వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి





*మిర్యాలగూడ, మే 5 ప్రభాతవార్త*

క్రీడాకారులు ఉచిత వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడుగాయం ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరాన్ని ఎంఇఓ బాలునాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడాకారులుతమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అనంతరం కబడ్డీ, వాలీబాల్, అల్లికలు డాన్స్ నేర్పిస్తారన్నారు.అనంతరం ఎంఇఓ బాలునాయక్ మాట్లాడుతూ 11ఏళ్ల నుండి 14 ఏళ్ల విద్యార్థులు ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటయ్య, అంతర్జాతీయ క్రీడాకారిణి మౌనిక, పిడి బాల్తి వెంకటరత్నం, ఉపాధ్యాయులు పుష్పలత, సైదయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## చదువులు తల్లిని సన్మానించిన. కొమ్ము వెంకన్న

*వేములపల్లి, మే 05ప్రభాతవార్త*



మండలంలో పుట్టల ప్రసన్న అను ఆమె ఇటీవల పదవ తరగతి రిజల్ట్ వేములపల్లి మండలంలో అత్యధిక మార్కులు సాధించి రికార్డు సాధించింది. పుట్టల ప్రసన్నకు తల్లిదండ్రులు లేకున్నా ప్రసన్న తన నాయనమ్మ దగ్గర ఉంటూ కస్తూరిబాయ్ పాఠశాలలో చదువుకుంటూ చదువే ఆమె ధ్యేయంగా ఉంటూ పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం జరిగింది. అత్యధిక మార్కులు సాధించిన ప్రసన్నను వేములపల్లి మండల కేంద్రానికి సంబంధించిన పిట్టల వెంకన్న( కొమ్ము) వారి తమ్ముడైన పుట్టల పరమేష్ గత పది సంవత్సరాల క్రితం హైదరాబాదులో యాక్సిడెంట్ తో మృతి చెందిన పరమేష్ నేడు అనగా 5. ఏప్రిల్ 2025 తారీఖున పరమేష్ వర్ధంతి సందర్భంగా, కొమ్ము వెంకన్న పుట్టల ప్రసన్నకు వేములపల్లి అంబేద్కర్ కమిటీ హాల్లో శాలువాతో సన్మానించి తనకు తోచిన ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అనంతరం మండలంలో ఉన్నటువంటి అన్నపురెడ్డిగూడెం మిరియా హాస్టల్లో అనాధ పిల్లలకు పండ్లు సమస్యలు పంపిణీ చేయడం జరిగింది . అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ దేవుడు కరుణిస్తే మునుముందు నీ చదువుల కోసం నా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట, అమరారపు తిరుమలేష్, ధైద వెంకటేశ్వర్లు, పాల్వాయి సుందర్, పుట్టల దినేష్, తిరుపతి వెంకన్న, పిట్టల మైసయ్య, పుట్టల సైదులు, పుట్టల జానయ్య, కోట సుందర్, పుట్టల మంజు తదితరులు పాల్గొన్నారు

## టిడిపిని సంస్థగతంగా మరింత బలోపేతం చేయాలి

*చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల నాటికి టిడిపిని గ్రామ గ్రామాన పూర్వవైభవం



తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని టిడిపి మునుగోడు నియోజవకర్గ ఇంచార్జీ బడుగు లక్ష్మయ్య కోరారు. స్థానిక బిఎంఆర్ స్మారక భవన్‌లో ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకుని టిడిపి సంస్థగతంగా మరింత బలోపేతం చేయడం కోసం ఈ నెల 6వ తేదీన ప్రతి మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసినుట్ల ఆయన తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు నారాయణపురం మండలంలో, 11.30 గంటలకు మునుగడు, మధ్యాహ్నం 1 గంటలకు చండూరులో, మధ్యాహ్నం 2.30 గంటలకు నాంపల్లిలో, సాయంత్రం 4 గంటలకు మర్రిగూడ, 6 గంటలకు గట్టుప్పల్ మండల కేంద్రాల్లో సమావేశాలను ఏర్పాటు చేసినుట్ల ఆయన తెలిపారు. ఈ సమావేశాలకు పార్లమెంట్ హడాక్ కమిటీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మండల నాయకులు, గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులు, పార్టీ క్రీయాశీలక సభ్యులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మండల బిసి సెల్ అధ్యక్షులు గోవిందాచారి, మున్సిపల్ కమిటీ ఉపాధ్యక్షులు గోశిక పాండు తదితరులున్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


*పెద్ద అడిశర్లపల్లి,05,మే(గురంపోడు) ప్రభాత వార్త:*

పత్తి, మిర్చి పంట సరైన దిగుబడి రాకపోవడం.... అప్పులు భారం కావడంతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని చేపూర్ గ్రామంలో సోమవారం నాడు చోటు చేసుకుంది, గుర్రంపోడు పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చేపూర్ గ్రామానికి చెందిన నకరబోయిన సత్తయ్య (50)సం, తన సొంత పొలంతో పాటు అదే గ్రామానికి చెందిన 10 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని పత్తి, మిర్చి పంట సాగు చేసుకుంటూ తన జీవనాన్ని కొనసాగిస్తున్నాడు, మూడేళ్ల నుంచి సాగు చేస్తున్న సరైన దిగుబడి రాకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక, కుటుంబా ఆర్థిక పరిస్థితులు కారణంగా మనస్థాపానికి గురై ఆదివారం నాడు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు, వెంటనే స్థానికులు పోలీసులకు మరియు భార్య సమాచారం తెలపడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్స్ సాయంతో నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు పరిశీలించి మార్గమధ్యలోనే చనిపోయినట్లు వారు తెలిపారు, మృతదేహానికి పంచనామ నిర్వహించి భార్య నకరబోయిన బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుర్రంపోడు ఎస్సై మధు తెలిపారు,

## ఎల్ వో సి చెక్ అందజేసిన ఎమ్మెల్యే కుంభం

*వలిగొండ మే 5 ప్రభాతవార్త:*

మండలంలోని అరూరు గ్రామానికి చెందిన ఎలిమినేటి శంకరయ్య అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం 3 లక్షల రూపాయల విలువసి చెక్కులు సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి బాధితుని కుమారుడు ఎలిమినేటి రాము కు అందజేశారు.






## యువతను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

*మిర్యాలగూడ, మే 5 ప్రభాతవార్త*



యువతను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని చక్ర టీవి ఎండి, సామాజికవేత్త కొండా లక్ష్మణ్‌గౌడ్ అన్నారు.సోమవారం దామరచర్ల మండలం వీర్లపాలెం, సాత్‌తండా, దుబ్బతండా యూత్ కమిటిలకు క్రికెట్ బ్యాట్స్, వికేట్లు, బాల్స్ పంపిణి చేసినట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా అయన ప్రతి ఒక్కరూ క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో ఉన్నతస్థాయికి ఎదిగి మంచి పేరు తీసుకరావాలన్నారు.

## యువ వికాస రుణాలు సిబిల్ స్కోర్‌తో ముడిపెట్టడం సరైంది కాదు

### -రాష్ట్ర కార్యర్శి జాజుల లింగంగౌడ్

*మిర్యాలగూడ, మే 5 ప్రభాతవార్త*




రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసానికి సిబిల్‌స్కోర్‌తో ముడిపెట్టడం సరైంది కాదనిబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. సోమవారం స్థానికంగా అయన మాట్లాడుతూ గతంలోతీసుకున్న వ్యక్తిగత రుణాలకు ప్రభుత్వం ఇప్పుడు యువ వికాసం ఇచ్చే రుణాలకు లింక్ పెట్టే విధానాన్ని విరమించుకోవాలన్నారు. వందల కోట్ల రూపాయలు ఎగనామం పెడుతున్న పారిశ్రామికవేత్తలు, బడా బాబులకు, కాంట్రాక్టర్లకు, బ్యాంకులు, ప్రభుత్వాలు వత్తాసుపలుకుతున్నాయన్నారు. బడుగు బలహీనవర్గాల వారికి రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వాలు కొర్రీలు పెడుతున్నాయన్నారు.

## ఎస్ ఆర్ ఎస్ పి రాళ్ళ అక్రమంగా కొల్లగొడుతున్న కాంట్రాక్టర్

### పర్మిషన్ ఎదంటు నిలదీసిన గ్రామస్తులు

*నాగారం మే 5 ప్రభాత వార్త*



నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామ శివారులోని ఎస్ ఆర్ ఎస్ పి కాల్వ వెంట ఉన్న రాళ్లను విఆర్ఆర్ కాంట్రాక్టర్ అక్రమంగా కొల్లగొడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. సోమవారం గ్రామస్తులు పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి రాళ్ల ను ఎక్కడికి తరలిస్తున్నారని అడిగి టిప్పర్ను జెసిపిని ఆపివేసీ ఆందోళనకు దిగారు. రాళ్లను తరలించడానికి పర్మిషన్ ఉందా అంటూ కాంట్రాక్టర్ పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ లైన్లో కాంట్రాక్టర్ ను సంప్రదించి పర్మిషన్ గురించి అడిగి నిలదీయగా పొంతన లేని సమాధానం చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనస్థలానికి చేరుకొని ట్రిప్పర్ను అదుపులోకి తీసుకొని గ్రామస్తులకు నచ్చ చెప్పారుగతంలో కూడా కాంట్రాక్టర్ ఇదేవిధంగా వ్యవహరించారని ఆరోపించారు. జిల్లాకలెక్టర్‌స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే ధర్నాలో రాస్తారోకోలుచేస్తామని హెచ్చరించారు.

## స్వామివారి కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో



మఠంపల్లి. మే 05 ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవాలు ఈనెల 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరగనున్న సందర్భంగా ఏర్పాట్లను సోమవారం హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు సీఐ చరమంద రాజుతో కలిసి పరిశీలించారు కళ్యాణ మహోత్సవాలకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ప్రాంగణం నందు పార్కింగ్ ఏర్పాట్లు కోలాట భజనలు వేసే ప్రాంతం పరిశీలన తలంబ్రాల మండపం పరిశీలించి అనంతరం వివిధ శాఖల అధికారులు చేయవలసిన పనులు తదితర అంశాలపై చర్చించారు కళ్యాణ సమయానికి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎస్సై పి బాబు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయకుమార్ మట్టపల్లి రావు ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిని సర్వే చేసేందుకు వెళ్లిన అధికారులను అడ్డుకున్న గ్రామస్తులు



హుజూర్‌నగర్ రూరల్,మే 5,

ప్రభాతవార్త:మండలంలోని బూరుగడ్డ గ్రామంలో 604 సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేసేందుకు వెళ్లిన అధికారులను గ్రామస్తులు సోమవారం అడ్డుకున్నారు. ఈ సర్వే నెంబర్ లో 164 ఎకరాలు భూమి ఉండగా అందులో 60 ఎకరాలకు మాత్రమే పట్టా ఉన్నట్టు తహసీల్దార్ నాగార్జునరెడ్డి తెలిపారు. మిగిలిన 104 ఎకరాల భూమికి పట్టాలు లేకపోవడంతో పలువురు రెతులు ఆక్రమణలో ఉన్నాయి.ఈ భూమిని సర్వే చేసేందుకు వెళ్లిన ప్రభుత్వ సర్వేర్లును రైతులు సర్వే చేయకుండా ఆడుకున్నారు.దీంతో అధికారులు సర్వే చేయకుండానే వెనుదిరగాల్సి వచ్చింది.ఈ సర్వే నెంబర్లు ఉన్న కొంతభూమిని గతంలో తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ జగదీష్ తన కుటుంబసభ్యుల పేరుతో పట్టా చేయించుకున్నారు.ఈ అక్రమాలు బయటపడి అప్పటి తాసిల్దార్ వజ్రాల జయశ్రీ,కంప్యూటర్ ఆపరేటర్ల పై కేసులు నమోదుఅయ్యాయి.సర్వే కు వెళ్ళిన వారిలో ఆర్ఐ షరీఫ్ , మండల సర్వేయర్ మంజుల,జూనియర్ అసిస్టెంట్ మేకపోతుల శ్రీను ఉన్నారు.తిరిగి మరో రోజు సర్వే చేయనునట్లు తహసీల్దార్ నాగార్జునరెడ్డి తెలిపారు

## అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారందరికి లేబర్ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందజేయాలని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. సోమవారం ఐస్‌క్రీమ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షుడు కొమురయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ దేశంలో నాలుగున్నర కోట్ల మంది కార్మికులు రోజువారిగా పనులు చేసుకుంటూ కార్మిక చట్టాల అమలుకు దూరంగా ఉంటున్నారని వారందరికి సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంట్‌లో సమగ్ర బిల్లు పెట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్ట సవరణలు చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 20న దేశవ్యాప్తంగా అసంఘటిత కార్మికులు సమ్మె చేయబోతున్నారని ఆ సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య



నేరేడుచర్ల మే 5 ప్రభాత వార్త

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి వెంకట రమణ అన్నారు, ఆయన సోమవారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, ఇంటర్ ఫలితాల కరపత్రాన్ని ఆవిష్కరించి నేరేడుచర్ల గరిడేపల్లి మండలాల్లో ఇంటింటా ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూప్రభుత్వ కళాశాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు చేరాలని కోరారు. ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 82!!తో జిల్లాలోనే రెండో స్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు ప్రైవేటు మోజులో పడకుండా ప్రభుత్వ కళాశాలలో చేరి నాణ్యమైన విద్యను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, శ్రీనివాసులు, వెంకన్న, ప్రణతి,నరసింహ చారి,సునీత, గణేష్, నరేందర్, అపర్ణ,వీరేష్,తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పరిశుభ్రత దినోత్సవం



నేరేడుచర్ల మే 5 ప్రభాతవార్త

న్తేరేడుచర్లవాసవి, వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో సోమవారం చేతి పని శుభ్రత, మంత్రసాని దినోత్సవాన్ని నిర్వహించారు, ప్రముఖ వ్యాపారవేత్త మిర్యాల ప్రసాద్, శోభల పెళ్లిరోజు సందర్భంగా స్థానికచలివేంద్రం దగ్గర వాటర్ ,మజ్జిగ పంపిణీ చేసి చేతి పని కార్మికులు, మంత్రసానులు ఎన్నేలమ్మ, నాగమ్మ,యాదమ్మ, మంగమ్మ, సైదమ్మలను సన్మానించి పండ్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, రేపాల ఊర్మిళ, ఊటుకూరు నటరాజ్, పాల్వాయి గోపాలకృష్ణ,పోలిశెట్టి వెంకటేశ్వర్లు, చెరుకు రాము, కట్టమూరి మధు, పైడిమర్రి వాసు ఎలకంటి వెంకన్న, అనిల్ పాల్గొన్నారు

## వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నేరేడుచర్ల మే 5 ప్రభాతవార్త

పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి పుట్లూరు సత్యనారాయణరెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టుమదులు కోరారు, శనివార వేసవిసెలవులలో ప్రభుత్వ ఆదేశానుసారం స్థానిక పీఎంశ్రీజిల్లాపరిషత్‌ఉన్నతపాఠశాలో వేసవి శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతనువెలికితీసేందుకు వేసవిశిబిరాలుచక్కగాతోడ్పడుతాయని ప్రతివిద్యార్థి వేసవి సెలవులను సద్వినియోగపరుచుకునేందుకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవిశిబిరానికి హాజరుకావాలని కోరారు, క్రీడలు యోగ స్పోకెన్ ఇంగ్లీష్ సాంస్కృతిక అంశాల ఈ శిబిరంలో శిక్షణ ఇవ్వనున్నట్లు విద్యార్థులుహాజరయ్యేలా తల్లిదండ్రులుప్రోత్సహించాలని కోరారు ఈకార్యక్రమంలో పిడిఎం యాదగిరి, ఉపాధ్యాయులు ఎం బాలు ఎం సైదులు లాల్ సాహెబ్ శ్రీలక్ష్మి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు





## బ్రహ్మం ఆశయ సాధనకు కృషి చేయాలి



హుజూర్‌నగర్‌టౌన్ మే 5 ప్రభాతవార్త

కార్మిక, కర్షక నాయకుడు, దివంగత రామిశెట్టి బ్రహ్మం ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు అన్నారు. సోమవారం రామిశెట్టి బ్రహ్మం స్మారక భవనంలో ఆయన 23వ వర్ధంతిని పార్టీ నాయకులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ శ్రామికుల, కార్మికుల పక్షాన జరిగిన సిపిఐ పోరాటాల్లో రామిశెట్టి బ్రహ్మం ముందుండి నడిచారని కొనియాడారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో పార్టీ అనుబంధ కార్మిక విభాగం ఏఐటియుసి బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక రు నడుం కట్టి ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి జక్కుల రమేష్, నాయకులు సోమగాని కృష్ణ,జడ వెంకన న,జక్కుల శ్రీను,ఎల్లావుల రమే ష్,సురేందర్, వీరనారాయణ, మామిడి నర్సయ్య, నర్సింహారావు, కాశయ్య, గోపనబోయిన వెంకటేశ్వర్లు,రామిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

## మూలమలుపులో గుంత.. ప్రమాదం పొంచి ఉంది చెంత..



హుజూర్‌నగర్‌టౌన్ మే 5 ప్రభాతవార్త

పట్టణంలోని 18వ వార్డు పరిధిలోని పీర్లచావిడి వద్ద మూల మలుపులోఉన్న డ్రైనేజీ గూన దెబ్బతిని ఏర్పడిన పెద్ద గుంత ప్రమాదక రంగా ఉంది. ఈ మూలమలుపులో అజాగ్రత్తగా సైకిల్, బైక్, ఆటో వంటి వాహనాలు ఏమరుపాటుతో ఉంటే గుంతలోపడి గాయాలు కావడం లేదా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. 18వ వార్డులో ఉన్న పీర్లకొట్టం బజార్‌నుంచి లింగగిరి రోడ్డుకు వెళ్లే మూలమలుపు వద్ద ఉన్న డ్రైనేజీ గుంత ఇబ్బందిగా మారడంతో ని త్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ప్ర యాణీకులు, స్థానికులు భయం భయంగా ఈ బాటగుండా వెళుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు మసక చీకటిలో గుంత కనపడక అందులో పడితే ప్రాణాలు హరీమనడం ఖాయమని స్థానికులు పేర్కొంటున్నారు. గత కొన్ని నెలలుగా మున్సిపాల్టీ అధికారులకు ఈ సమస్యను తెలిపినా పట్టించుకోవడం లేదని పాలకవర్గం లేకపోవడంతో వార్డులో ఈ సమస్యను పరిష్కరించే నాధుడే కరవయ్యాడని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను సరిచేసి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి, మే 5 ప్రభాత వార్త

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈనెల 5 నుండి జూన్ 13 వరకు అన్నదాతలకు అవగాహన కార్యక్రమాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకే రసాయనాలు వినియోగించాలని, నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, రసీదును భద్రపరచాలని, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, సాగునీటిని ఆదా చేయాలని, భావితరాలకు అందించాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని, చెట్లను పెంచాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న గ్రామాల్లోని



ఏ ఈ ఓ లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా వ్యవసాయ అధికారిని శాంతి నిర్మల, మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, శాస్త్రవేత్తలు డాక్టర్ హిందూధర్, డాక్టర్ ప్రసూన, ఏ ఈ ఓ లు పృథ్వీరాజ్, దివ్య, జెస్సి, తిరుమలరావు, కావ్య శ్రీ, రాకేష్, రైతులు పాల్గొన్నారు




## మూల బాలయ్య వర్ధంతి

రాజపేట, మే 5 ప్రభాతవార్త



మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన మూల బాలయ్య 25వ వర్ధంతి సోమవారం గ్రామంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కామ్రేడ్ బద్దం నర్సిరెడ్డితో, జిట్ట రామచంద్రారెడ్డితో, చిగుళ్ళ మల్లయ్యతో, బలిజ వీరయ్య తో కలిసి పేదలకు భూములు పంచేందుకు అనేక ఉద్యమాలు చేసిన ఘన చరిత్ర కామ్రేడ్ బాలయ్య ది అన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక జిల్లా సహాయ కార్యదర్శి బాహు పేట వెంకటయ్య, కొత్త మోనిక, కోమటి జయంతి, హరిత, శాంతి, భవాని, భాగ్య, భార్గవి పాల్గొన్నారు.

## పిడుగు పాటుకు పాడి గేదె మృతి

మోటకొండూర్, మే 5 ,ప్రభాతవార్త



పిడుగు పాటుకు పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన రైతు పీసరి తిరుమల్ రెడ్డి రోజు మాదిరిగానే పాడి గేదెను వ్యవసాయ క్షేత్రం వద్ద కట్టివేశాడు ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పాటుకు పాడి గేదే మృతి చెందింది దీంతో రైతు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు సుమారు లక్ష, 20 వేల రూపాయలు నష్టం జరిగిందని రైతు వాపోయాడు వ్యవసాయానికి పాడి సంపద ఉపాధిగా ఉండేదని పిడుగుపాటుతో పాడి గేదెను కోల్పోవడం జరిగిందని అన్నారు ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కుటుంబ సభ్యులు కోరారు

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



ఆలేరు మే 5 ప్రభాతవార్త

ఆలేరు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ లో రికార్డును పరిశీలించి, రైతులకు ఇబ్బందిలో కలగకుండా వసతులు కల్పించాలని, తూకం సరిగా వేయాలని అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులకు టార్పిలిన్ కవర్లు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ అంజిరెడ్డి, ఎం ఏ ఓ శ్రీనివాస్ గౌడ్, ఇంచార్జ్ సంజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి పండుగ వేడుకలు



మోటకొండూర్, మే 5, ప్రభాతవార్త

మండల పరిధిలోని మెడికుంటపల్లి గ్రామంలో మల్లన్న స్వామి పండుగ వేడుకల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు య్యెల్లల సంజీవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండు రంగయ్య,మెడికుంటపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పన్నాల బుచ్చిరెడ్డి,ప్రతాప్ రెడ్డి, నెమ్మని సుబ్రహ్మణ్యం, భూమండ్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుణి రఘునా థరాజు, నాయకులు బాల్ద రామకృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూకంటి మధు,వసల ప్రదీప్,మెడికుంటపల్లి గ్రామ ప్రముఖులు,గ్రామ ప్రజలు, యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ.



ఆలేరు మే 5 ప్రభాతవార్త

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎండ తీవ్రత పెరిగిన నేపథ్యంలో హమాలీ కార్మికుల రక్షణను దృష్టిలో ఉంచుకొని పిఎసిఎస్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పిఎసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశం కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీ ఈ ఓ వెంకట్ రెడ్డి, పి ఏ సీ ఎస్ డైరెక్టర్ మారుపల్లి బిక్షపతి, శోభన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ, ఆలేరు బస్సును పునరుద్ధరించండి

మోటకొండూర్ మే 5 ప్రభాతవార్త



నల్లగొండ నుండి వలిగొండ మీదుగా చాడ,చందేపల్లి ,వర్టూరు ,మోట కొండూరు వయ ఆలేరు వరకు గత కొన్ని సంవత్సరాల నుండి నడిచిన బస్సును కరోనా నుండి నిలిపివేసినారు. దానివల్ల మండల ప్రజలు మండల కేంద్రానికి రావాలన్నా పోవాలన్న అనేక అవస్థలు పడాల్సి వస్తుందని సోమవారం కలెక్టర్ కు గ్రీవేన్స్ డే లో చాడ, ముత్తిరెడ్డిగూడెం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మండలం ఏర్పాటు అయినప్పటి నుండి కదిరేణిగూడెం,నాంచారిపేట, కొండాపురం, కాటేపల్లి తదితర గ్రామాల ప్రజలు నల్గొండ కు పోవాలన్నా,మండల కేంద్రానికి రావాలన్నా చాల సౌకర్యంగా ఉండేదని ఆ పిర్యాదు లో పేర్కొన్నారు. గతంలో డి ఎం,ఆర్ ఎం ,ఎమ్మెల్యే లకు కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో సోమవారం గ్రీవేన్స్ డే లో ధరఖాస్తు ఇచ్చినట్లు సమస్య త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు,కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈరగాని శ్రీనివాస్, ఆదెపు శ్రీనివాస్, అనిత,మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అటెండర్ కుమార్తె వివాహానికి పరమేష్ సాయం

రాజాపేట, మే 5 ప్రభాతవార్త



రాజాపేట మండలంబేగంపేట గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల అటెండర్ నిరుపేద కుటుంబానికి చెందిన నాగారం నరసింహులు కుమార్తె వివాహం సందర్భంగా జెల్ల పరమేష్ గౌడ్ యువసేన తరఫున జెల్లా పరమేష్ ఆదివారం 5000 రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు జెల్లా కరుణాకర్, జెల్లా భాస్కర్, కొత్తపల్లి ప్రసాద్, నమిలే బాలు, ప్యాటా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ



రాజాపేట, మే 5 ప్రభాతవార్త

రాజాపేట మండలంకుర్రారం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో కురారం గ్రామ కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## దూది వెంకటపురంలో వెంకటేష్ (యేసు) సాయం

రాజాపేట, మే 5 ప్రభాతవార్త



రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో అనారోగ్యంతో మరణించిన ఎర్రోళ్ల పోచమ్మ కుటుంబానికి సోమవారం ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) రూ. 5000 ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాజపేటలో ఏటీఎం సదుపాయం కల్పించాలి

రాజాపేట, మే 5 ప్రభాతవార్త



మండల కేంద్రమైన రాజపేటలో ఏటీఎం సదుపాయం వెంటనే కల్పించాలని, పెట్రోల్ బంకులలో కనీస వసతులు కరువయ్యాయని తాజా మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెట్రోల్ బంకు లో కనీస వసతులు లేకుండా వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏటీఎం సదుపాయం లేకపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్నట్లు రాజు చెప్పారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు జూకంటికి ఆహ్వానం

రాజాపేట, మే 5 ప్రభాతవార్త

రాజాపేట మండల పరిధిలోని రేణికుంట గ్రామంలో 6వ, తేదీన నిర్వహించే బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర హ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రావాలని ప్రముఖ అంబేద్కర్ వాదులు కరాటే బాలు, మన్నె కిష్టయ్య , సురేష్ లు సోమవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసారు. బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పాటు పడుతూ రాజ్యాధికారానికి బాటలు వేసుకోవల సిన బాధ్యత నేటి బహుజన సమాజంపై ఉందన్నారు. రేణికుంటలో నిర్వహించబోయే విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి మండల పరిధిలోని ప్రజలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం అని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ది దారులకు 4 లక్షల 47 వేల 500 రూపాయల సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో సిఎం ఆర్ ఎఫ్ పథకం ద్వారా పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లోనే 1000 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ఇచ్చిందని కానీ పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. అనారోగ్యంతో



బాధపడుతున్న వారు చికిత్స కోసం తమను సంప్రదిస్తే ఈ పథకం ద్వారా సహాయం చేస్తామని అన్నారు. సిఎం ఆర్ ఎఫ్ ద్వారా నిధుల విడుదలకు సహకరించిన జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నల్గొండ ఎంపి రఘువీర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న , తండు శ్రీనివాస్ గౌడ్, వల్దాస్ దేవేందర్, నాయకులు యాటా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



మండలంలోని కాసరాబాద్ గ్రామం లో యువ రైతు ఏశబోయిన మల్లేష్ ఆధ్వర్యంలో రైతులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయిల్‌పామ్ పంట సాగుపై సూర్యాపేట నియోజకవర్గ ఉద్యాన శాఖ అధికారి స్వాతి, పతాంజలి కంపెనీ ఫుడ్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ జూనియర్ మేనేజర్ శశి కుమార్, క్షేత్ర సహాయకులు సుధాకర్ రెడ్డి లు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంట ద్వారా రైతులకు ఎకరాకు 50 మొక్కలు రాయితీపై ప్రభుత్వం ఇస్తుందని, రైతులు అంతర్ పంటగా వేరు శెనగ, జొన్న, కంది పంటలను వేసి అధిక లాభాలను పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలోరైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

.నూతనకల్.. మే 05 ప్రభాతవార్త.

.ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని,దైవ చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో హరిజనుల కులదైవమైన సువర్ణ లక్షి ్మ (సవార్ లచ్చమ్మ) అమ్మవారి పండగ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన ను కలిగి ఉండాలని అలాంటప్పుడే మనిషి మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,మాజీ ఎంపీటీసీ గాదుదుల రజిత లింగరాజు యాదవ్,మాజీ జెడ్పిటిసి గుగులోత్ నర్సింగ్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య,కుల పెద్దలు కంచనపల్లి సైదులు,దంతాల



రామస్వామి,ఇరుగు వెంకన్న, కొంగల బిక్షం,నాయకులు కొమ్మునబోయిన అనిల్ యాదవ్, కనకటి మహేష్ గౌడ్,శీలం మహేష్ గౌడ్ మొగుళ్ళ వెంకన్న ఉప్పుల వీరు యాదవ్ తదితర బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# అమరత్వం స్ఫూర్తిదాయకం



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

అరుణోదయ ఆణిముత్యం, ప్రజల సాహిత్యం, ప్రజల పాట కోసం, సమ సమాజం కోసం ప్రాణాలర్పించిన కామ్రేడ్ అరుణోదయ రామారావు ప్రాణ త్యాగం గొప్పదని సిపిఐ (ఎం .ఎల్ )జిల్లా కార్యదర్శి ఎం .డేవిడ్ కుమార్ అన్నారు.అరుణోదయ రామారావు 6వ వర్ధంతి సందర్భంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నక్సల్ బరి ,శ్రీకాకుళ పోరాటాలు, ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ తదనంతర కాలంలో రామారావు సాహిత్యం పై చేసిన కృషి ప్రత్యేకించి చెప్పాల్సి న అవసరం ఉందని అన్నారు. ఎమర్జెన్సీలో అమరత్వం చెందిన జంపాల, రామ నరసయ్య ల పై పాడిన పాటలు ఉయ్యాలో జంపాల, అన్న అమరుడు రామ నరసయ్య, వీర గాధల పాదరా లాంటి అనేక పాటలతో పాటు బుర్రకథలు, వీధి భాగోతం విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప ప్రజా కళాకారుడని కొనియాడారు. గ్రామాలలో ఎంఎల్ పార్టీల నాయకత్వంలో బహిరంగ సభలు జరిగితే అరుణోదయ రామారావు వస్తున్నాడు అంటే అనేకమంది ఆయన పాట కోసం ఎంత దూరం నుండి అయినా వచ్చేవారని అన్నారు. పీడిత ప్రజల కోసం తన గొంతును తన చివరి శ్వాస వదిలే వరకు ఎక్కడ తను తొనికిసలాడకుంట ప్రజల పక్షాన నిలబడాడని అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో ప్రజల్ని ఉద్యమాలలోకి తీసుకురావాల్సి న బాధ్యత నేటి తరం పై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, టి పి టి ఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు రాచూరి ప్రతాప్, ఎస్ కే సుభాన్ రవికుమార్, యాకయ్య, ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు సామ నర్సి రెడ్డి, అరుణోదయ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె వెంకన్న, పి వై ఎల్ జిల్లా కోశాధికారి బండి రవి,జిల్లా నాయకులు దండి ప్రవీణ్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

శాంతిభద్రతల పరిరక్షణలో భాగం గా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధి తులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె .నరసింహా అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ



పిర్యాదుదారులకు భరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కి సన్మానం

. సూర్యాపేట టౌన్, మే 5, ప్రభాతవార్త:

బీహార్ హమాలీలు కలిసికట్టుగా ఉండి పనులు పూర్తి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ని బీహార్ హమాలీలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుండి 300 మంది హమాలీలు రమేష్ ఆధ్వర్యంలో వచ్చి ఐకెపి, రైస్ మిల్లర్లు, వ్యవసాయ మార్కెట్ పనిచేయడం అభినంద నీయమన్నారు. ఇక్కడ ఉన్న హమాలీలు కూడ పోటీ తత్వంలో ముందుండి పనిచేయాలని అన్నారు.రైతులు పండించే పంటను ఎగుమతి దిగుమతి చేస్తూ అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని అన్నారు. కమిషన్ దారులకు నమ్మకంగా పనిచేయాలని తెలిపారు. రైతులతో హమాలీలు కలిసిమెలిసి ఉండాలని,హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా నాకు వెంటనే తెలియపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ హమాలీ సంఘం మేస్త్రీ రమేష్ శర్మ, రూదల్, మనోజ్, మక్కాం, అజయ్ ముఖి, అనిల్, పవన్, హాసిక్, ప్రకాష్ జాదవ్,పిసిల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా ఉప్పుల సతీష్

నూతనకల్.. మే 05 ప్రభాత వార్త..

. నూతనకల్ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఉప్పుల సతీష్ యాదవును ఏకగ్రీవంగా ఎన్నుక న్నట్లు ఆ యూ నియన్ సభ్యులు సోమవారం తెలిపారు ఉపాధ్యక్షుడిగా భయ్యా అశోక్, కార్యదర్శిగా సాబాది ఉపేందర్ రెడ్డి సభ్యులుగా జక్కుల రవి ముత్యంరెడ్డి ఉప్పల్ రెడ్డి గంగారెడ్డి లింగారెడ్డి వెంకట్రెడ్డి ఉప్పులయ్య సుధీర్ తదితర సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు తన ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు






# సర్వీసు రోడ్డులో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

**బిజెపి నేత మనోహర్‌రెడ్డి**

*చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త*

చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారి విస్తరణలో సర్వీసు రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సర్వీసు రోడ్డులో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మున్సిపల్, మండల కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సర్వీసు రోడ్డులో నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా పనులు చేపడుతున్నారని, సర్వీసు రోడ్డు పనులు నత్త నడకన సాగుతున్నాయన్నారు. సర్వీసు రోడ్డులో అనేక అక్రమ నిర్మాణాలను చేపట్టినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. కోట బురుజును వెంటనే తొలగించాలన్నారు. గతంలో ఈద్గాకు కేటాయించిన 2 ఎకరాల స్థలాన్ని ఎన్‌హెచ్‌ఎఐ తిరిగి వెనక్కు తీసుకోవాలన్నారు. అధికారులు ఎలాంటి ప్రలోభాలకు, ఓ వర్గం వారిని మెప్పు కోసం రోడ్డు నిర్మాణ పనులను చేపట్టవద్దన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొడ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రామనగోని శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల



గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేశం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, మునగాల తిరుపతిరెడ్డి, బాతరాజు సత్యం, ఊడుగు వెంకటేశం, బత్తుల జంగయ్య, పట్టణ, మండల అధ్యక్షులు కడారి కల్పన, వెంకటనర్సయ్య, దిండు భాస్కర్, బుద్ద సురేష్, తడక సురేఖ, నూనె మాధవి, ఊడుగు విజయలక్ష్మీ, రెవెళ్లి స్వప్న, పబ్బు వంశీ, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, కడారి ఐలయ్య, వనం ధనుంజయ్య, ఈద్దుల ఐలయ్య, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాలు, కుమార్; లింగారెడ్డి, రంగయ్య, వెంకట్‌రెడ్డి, నాగరాజు, నల్ల శివప్రసాద్, వంగాల రాము, అమరేందర్‌రెడ్డి, మెగులయ్య, భానుప్రకాష్; రమాశంకర్, గౌతమ్, అంజిరెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులున్నారు.

# కార్మికులకు అండగా ఉంటాం

*చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త*



భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటామని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. లక్కారంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనం ముందు సోమవారం కార్మిక ఎండాను ఆ సంఘం అధ్యక్షులు మలిగె దశరథ ఆవిష్కరించారు. కార్యక్రమంలో లక్కారం మాజీ సర్పంచు కానుగు బాలరాజు, లక్కారం ఉలదగిరి వెంకటయ్య, తంగడపల్లి అధ్యక్షులు ఎర్నం శ్రీనివాస్, చౌటుప్పల్ అధ్యక్షులు గునమోని రాములు, బ్రహ్మయ్య, మాందారి మార్కు, కానుగు బాలరాజు, ఉబ్బు యాదయన, కడుపు యాదయ్య, కలకుంట్ల శివ, రేఖా మల్లేశం, జువ్వి యాదయ్య, జాజుల భిక్షం, కడుపు లింగస్వామి, నకరకంటి సుక్కయ్య, పాండు, బాతరాజు రమేష్, బోళ్లమోని నర్సింహా, కానుగు లింగస్వామి తదితరులున్నారు.

# పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను కలిసిన అభినయ శ్రీనివాస్

*మోత్కూర్ ఏప్రిల్ 5 ప్రభాతవార్త*

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు సాయి అమెరికా ఫౌండేషన్ వారి గద్దర్ ఐకాన్ 2024 అవార్డు పొందిన మోత్కూర్ మున్సిపాలిటీ గ్రామం మోత్కూరు మున్సిపాలిటీ చెందిన ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ కళా శ్రీనివాస్ సోమవారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సోమవారంమర్యాదపూర్వకంగా కలిశారు. అభినయకళా శ్రీనివాస్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ చిన్ననాటి నుండే ఆటపాట రచయితతో మోత్కూర్ ప్రాంతంలో అభినయ కళా సమితి వేదిక ద్వారా ఈ ప్రాంత ప్రజల పాఠకుల మనల్ని పొందాను. నన్ను నన్నుగా గుర్తించి గద్దర్ ఐకాన్ 2024 అవార్డు పొందినందుకు సంతోషంగా ఉందని ఆయన తెలిపారు ఎన్ని అవార్డులు పొందిన నాపై బాధ్యత మరింత



పెరిగిందని ఆ బాధ్యత సరియాప్తంగా నిర్వహించి మోత్కూర్ ప్రాంతానికి సరియైన గుర్తింపు తీసుకొస్తాను తెలిపారు. పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కలిసి కలలకు గేయ రచయితగా మరింతగా పదును పెట్టి సంఘం ప్రజల మార్పు కోసం కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా కార్ల్ మార్క్స్ జయంతి వేడుకలు

*చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త*



సోషలిస్ట్ కమ్యూనిస్టు పితామహుడు కార్ల్‌మార్క్స్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. కార్ల్ మార్క్స్ జయంతి వేడుకలను సోమవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పట్టణ కమిటీ అధ్యక్షులు గోశిక కరుణాకర్ అధ్యక్షతన జరిగిన జయంతి వేడుకల్లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, కొండమడుగు నర్సింహాలతో కలిసి ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్త మార్క్స్ అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో రిటాగిరు కిష్టయ్య, బొజ్జ బాలయ్య, బత్తుల దాసు, శ్రీను, బొడ్డు రాజు, బోయ యాదయ్య, ఎండి.ఖయ్యూం, బావాండ్లపల్లి స్వామి, కందగట్ల ఆనంద్, కల్వకుంట్ల శివ, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల రమేష్, బత్తుల జయమ్మ, పెంటయ్య తదితరులున్నారు.

# జిల్లా యువజన వేసవి క్రీడా శిక్షణా శిబిరము

*వలిగొండ మే 5 ప్రభాతవార్త:*





స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో వాలీబాల్, ఖోఖో వేసవి క్రీడా ఉచిత శిక్షణ 5వ రోజు సందర్భంగా క్యాంపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిదిగా మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ క్రీడాకారులకు రెండు శాతం రిజర్వేషన్ తో ఉజ్వల భవిష్యత్ ఉందని క్రీడాకారులు శ్రద్ధతో ఈ క్యాంపును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యస్ జి యఫ్ ఐ సెక్రటరీ దశరథ రెడ్డి, మార్నింగ్ వాకర్స్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్, సెక్రటరీ పోలేపాక బిక్షపతియఫ్ యఫ్ ఎస్ సి ఏ అధ్యక్షులు కొండూరు బాలరాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు గంధమల్ల స్వామి రాజు, ఐలయ్య, జలాని తదితరులు పాల్గొన్నారు.

# అభినయ కళా శ్రీనివాస్ కు గద్దర్ ఐకాన్ అవార్డు రావడం హర్షనీయం

*మోత్కూర్ మే 5 ప్రభాతవార్త*

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన అభినయ శ్రీనివాస్ కు తెలంగాణ భాష సంస్కృత శాఖ మరియు సాయి అలేఖ్య ఫౌండేషన్ వారి గద్దర్ ఐకాన్ 2024 అవార్డు రావడం హర్షనీయమని అభినయ కళా సమితి కన్వీనర్ గుంటి దేవ అన్నారు. సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ చిన్ననాటి నుండి పాటలు రాయడం పాటలు పాడడం అభిరుచిగా మార్చుకొని అభినయ కళా సమితి సభ్యులుగా మా అందరి సహకారంతో మాలో ఒక సభ్యునిగా ఉండి ఇంత గొప్ప అవార్డు పొందడం ఇంత స్థాయికి ఎదగడం అభినయ కళా సమితికి గొప్ప పేరు వచ్చిందని ఆయన అన్నారు. ఉద్యమ సినీగేయ రచయితగా అభినయ శ్రీనివాసు ఇంకా ఎన్నో గుర్తింపులు ప్రశంసలు పొందాలని ఆయన తెలిపారు.. హర్షం వ్యక్తం చేసిన వారిలో వీరితోపాటు కళా సమితి సీనియర్ సభ్యులు గూడా గణేష్ ఉపాధ్యక్షులు దొంతోజు సతీష్, ఎండి జానీ ప్రధాన కార్యదర్శి బుంగపట్ల యాకయ్య, కార్యదర్శులు డి ఉపేంద్ర చారి నక్క శంకర్ కోశాధికారి డి. శ్రీనివాసచారి మరియు స్థానిక హైస్కూల్ ఉపాధ్యాయులు బత్తిని రామకృష్ణ ఆవుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి సభ్యులు జంగ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు జంగ నాగరాజు, దుద్దుల నర్సయ్య,సుత్తోజు మల్లేష్, జాఫర్, అక్బర్ అలీ, తీగల నవీన్ పాల్గొన్నారు.

# హసన్ పర్తి లో రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం

**హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆరూరి**

*.హసన్ పర్తి, మే 5, ప్రభాతవార*

_.గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా గౌడ కులస్తులు సోమవారం పెద్ద ఎత్తున కళ్యాణోత్సవం నిర్వహించారు. మూడు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో మంగళవారం అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించడం, బుధవారం కులస్తులంతా తమ తమ ముక్కులను చెల్లిస్తూ, బలి కార్యక్రమాలను చేపట్టడంతో ఉత్సవాలు ముగిసినట్లుగా భావిస్తారు. సోమవారం జరిగిన కళ్యాణోత్సవ ంలో వ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై రేణుక ఎల్లమ్మకు మొ క్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట స్థానిక భాజపా నాయకులు స్థానిక కార్పొరేటర్ శివకుమార్, మేకల హరిశంకర్, మట్టెడ సుమన్, కుంభాకర్ సాయి, యాదవ్, పిట్టల కుమారస్వామి, రాజేందర్, చకిలం రాజేశ్వరరావు, దాది మధు, దాసరి రాజు, శీలం పృథ్వీరాజ్, గౌడ సంఘం ప్రతినిధులు వల్లాల రాజేందర్, వల్లాల గణేష్, జనగాని సంపత్, మడ్డి శ్రీనివాస్, బొనగాని రఘు, వల్లాల గంగాధర్, జగన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## ప్రజావాణి వినతులను పరిష్కరించాలి

ప్రభాతవార్త సుబేదారి:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కారానికి చర్యలు



చేపట్టాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 143 వినతులను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మెపా కొత్తగూడ మండల కమిటీ ఎన్నిఅధ్యక్షులు

### అల్లాడి రాజు ముదిరాజ్

కొత్తగూడ మే 05 ప్రభాతవాముఖ్య

అతిథి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ సోమవారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు దుండి అశోక్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ) వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మెపా కొత్తగూడ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు

# దేశంలో జన, కులగణనచారిత్రాత్మకమైన నిర్ణయం

### బీజేపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్

పరకాల మే 5 (ప్రభాత వార్త)

దేశంలో జన కులగణన నిర్ణయం ఓబీసీలకు రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల పరంగా మరింత అవకాశాలు లభిస్తాయని బీజేపిపరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పాటు పడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు. దేశంలో జనగణనతో పాటు కులగణన చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయమన్నారు.దేశంలో 60 శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ నిర్ణయం ఓబీసీలకు గొప్ప గుర్తింపు అని రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయన్నారు. ఓబీసీలు ప్రధానమంత్రి నరేంద్రమోడీకి రుణపడి ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా బీసీలను జెండాలు మోసే బానిసలుగానే వివిధ రాజకీయ పార్టీలు చూసా యని కానీ బీసీ రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగే విధంగా ఈ నిర్ణయం తీసుకోవడం ద్వారా దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీకి రుణపడి ఉన్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడే పార్టీ అని తెలిపారు.



## ఉమ్మడి వరంగల్ జిల్లా పదవ తరగతి టాపర్ కి ఘన సన్మానం

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 5:



స్థానిక 53వ డివిజన్ ఆదర్శ కాలనికి చెందిన మేకల కిషోర్ గాంధీ స్వప్నల కూతురు శ్రీనిత్య పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా సోమవారం నాడు ఆదర్శ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శ్రీనిత్యను ఘనంగా సత్కరించి "ఆదర్శ ప్రతిభ అవార్డు" ను అందజేసారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతు శ్రీనిత్య ఎంతో క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించి తల్లిదండ్రుల మరియు ఆదర్శ కాలని పేరు నిలిపి అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. కాలనీకి చెందిన విద్యార్థులందరూ కూడా వారి వారి రంగాలలో ఉన్నత స్థానాన్ని సాధించడానికి కృషి చేయాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తూడి విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, కోశాధికారి నరసింహ స్వామి మరియు కమిటీ సభ్యులు రాంరెడ్డి, కుమారస్వామి, చంద్రమోళి, సంజీవరెడ్డి,పున్నం శ్రీను, పైడిపాల రమేష్, వనజ, సుమలత, రజిత, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పరకాల మే 5 (ప్రభాత వార్త)

రైతులు కాలానికి అనుగుణంగా పంట మార్పిడిపై దృష్టి సారించాలనీ, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రాముఖ్యతను వివరించారు. స్థిరమైన పద్ధతుల్లో వ్యవసాయాన్ని కొనసాగించడానికి రైతులు ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన వివరించారు. మే 5 నుండి జూన్ 18 వరకు కొనసాగే ఈ కార్యక్రమం వ్యవసాయ శాస్త్రవేత్తలకు, రైతులకు మధ్య ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోందన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు మాట్లాడుతూ స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్య నిర్వహణ, పంట మార్పిడి, యూరియా



యొక్క సరైన వినియోగం, వ్యవసాయంలో నీటి యాజమాన్యం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ బి. రాజు ,డాక్టర్ కే .స్వాతి, వ్యవసాయ విస్తరణాధికారులు కాటంరాజు, వ్యవసాయ కళాశాల వరంగల్ విద్యార్థులు, వెంకటాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సమ్మెకు దూరంఆర్టీసీ జాక్ చైర్మన్ అశ్వద్ధామ రెడ్డి

మే 5, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

అశ్వద్ధామ రెడ్డి నాయకత్వం లోని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆర్టీసీ సమ్మెకు దూరంగా ఉండాలని జాక్ నిర్ణయించినట్లు జాక్ చైర్మన్ అశ్వద్ధామ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఆర్టీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని జాక్ సభ్యులు కలిసిన సందర్భంగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని, ప్రస్తుత పరిస్థితిలో సమ్మె చేయడం సబబు కాదని, ఆర్టీసీ రక్షణ కట్టుబడి ఉన్నామని అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇవ్వడంతో ప్రభుత్వానికి ఒక అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని జాక్ సమ్మెలో పాల్గొనడం లేదని అన్నారు. సోమవారం రవాణా శాఖ మంత్రి తో జరిగిన చర్చల్లో ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 2021 పే స్కేల్, ఉద్యోగ భద్రత, యూనియన్ల పునరుద్ధరణ. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వవలసిన 2017 పిఆర్సి బకాయిలు, కారుణ్య నియామకాలు రెగ్యులర్ ప్రాతిపదికన చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వ కొనుగోలు చేసి నిర్వహించాలని తదితర ప్రధాన డిమాండ్లతో రవాణా శాఖ మంత్రి కి జాక్ నాయకులు కలవడం జరిగింది ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి ముఖ్య మంత్రి చర్చించి త్వరలోనే అన్ని యూనియన్ల నాయకులతో మాట్లాడి కార్మిక సమస్యలు పరిష్కరిస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినట్లు జాక్ చైర్మన్ అశ్వద్ధామ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. అశ్వద్ధామ రెడ్డి కార్మిక ద్రోహిని అని కొంతమంది పత్రిక ప్రకటన చేస్తున్నారని, కార్మిక ద్రోహులను పక్కన పెట్టుకొని నన్ను కార్మిక ద్రోహి అని అనడాన్ని ఖండిస్తున్నానని జాక్ చైర్మన్ అశ్వద్ధామ రెడ్డి అన్నారు. కార్మిక ద్రోహులు ఎవరో కార్మికులకు తెలుసని అన్నారు. కాబట్టి రేపు జరిగే సమ్మెకు అశ్వద్ధామ రెడ్డి నాయకత్వం జాకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. త్వరలోనే ప్రభుత్వం సమస్యలు పరిశీలిస్తుందని నమ్మకంతో ప్రభుత్వానికి కూడా ఒక అవకాశం ఇచ్చామని అశ్వద్ధామ రెడ్డి అన్నారు. లేని పక్షంలో అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని జాయింట్ యాక్షన్ కమిటీ సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మె చేయటానికి కూడా సిద్ధంగా ఉందని అన్నారు.

# దేశ రక్షణలో పాల్గొన్న ఆర్మీ రిటైర్మెంట్ ర్యాలీ



వేలేరు మే 5 ప్రభాతవార్త.

భారత సైన్యంలో 22 సంవత్సరాలుగా సైనికుడిగా సేవలందించిన గొర్రె నరేష్ ఈరోజు పదవి విరమణ చెంది తన స్వగ్రామానికి విచ్చేసినందుకు గ్రామ ప్రజలు అధికంగా పాల్గొని ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామంలోని అన్ని తరాల ప్రజలు వారికి సైనిక వందనం తెలిపినారు. నరేష్ తండ్రి కీర్తిశేషులు గొర్రె శంకరయ్య, గొర్రె వెంకటమ్మ తల్లి, కుమారుడు రణవ్,శాన్వి మరియు గ్రామ ప్రజలు అందరూ పాల్గొన్నారు

# మల్లన్న హుండీ లెక్కింపు

ఐనవోలు,ప్రభాతవా



ప్రముఖ శైవ క్షేత్రమైన ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరం గల్ డివిజనల్ పరిశీలకులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారంహుండీ లెక్కింపు చేపట్టారు.తేదీ. 29.03.2025 నుండి 05.05.2025 వరకు 37 రోజులకు గాను రూ. 6,0 7,555/లు వివిధ అర్జీత సేవ టి క్కెట్ల ద్వారా రూ.25,81,944/ ఆ దాయం రాగా మొత్తం రూ. 31, 89,499/ ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.అలాగే హుండీలో మిశ్రమ వెండి,బంగారం లభ్యం కా గా సీల్ చేసి తిరిగి హుండీలో వే శారు.కార్యక్రమంలో కానిస్టేబుల్ జి.పరమేశ్వరి,హెడ్ కానిస్టేబుల్ టి.సుదర్శన్ రెడ్డి, అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు,శ్రీ లక్ష్మీ వెంకటే శ్వర సేవాసమితి మహబూబాబా ద్ సభ్యులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య తలెత్తనీయకండి

## ప్రజావాణిలో 97 దరఖాస్తులు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

వేసవిలో త్రాగు నీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరెట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వెబ్ పోర్టల్ నందు శాఖల వారీగా డిపార్ట్మెంట్ ప్రొఫైల్, జిల్లా స్థాయి నుండి క్షేత్ర స్థాయి వరకు సిబ్బంది వివరాలు, జాబ్ చార్ట్,వార్షిక నివేదిక,శాఖ ల వారీగా అమలు చేసిన పథకాల లబ్ధిదారులు వివరాలు అప్డేట్ చేయాలని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓ లతో, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో, పంచాయతీ కార్యదర్శులతో ప్రతి వారం సమీక్ష నిర్వహించి వేసవి లో త్రాగునీటి సమస్య లేకుండా ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా చేయాలనీ ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఉందని ప్రజలు ఫోన్ చేసిన వెంటనే స్పందించి ఆ సమస్య ను పరిష్కరించాలని తెలిపారు.రెవిన్యూ సదస్సులు జరుగుతున్నందున గ్రామాలలో పంచాయతీ, పాఠశాలలు, వెల్ఫేర్ హాస్టల్స్,హాస్పిటల్స్, అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాల్ లకి సంబందించిన భూముల వివరాలను రికార్డులలో తప్పని సరిగ్గా నమోదు చేయాలని అన్ని శాఖల అధికారులకి సూచించారు.ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపుడుకోవాలని తెలిపారు.తదుపరి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి లకి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను శాఖ ల వారీగా వివరించారు. ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా, ఆర్జిదారులకి ఖచ్చితమైన సమాధానం తెలుపుతూ సరియైన విధానంలో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకి సూచించారు.ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి 38



దరఖాస్తులు,వివిధ ఎంపిడిఓ లకి 36 దరఖాస్తులు,మున్సిపల్ కమిషనర్లకి 8,పంచాయతీ రాజ్ శాఖ కి (డి పి ఓ )7,మిగిలిన 9 వివిధ శాఖలకి సంబందించి వచ్చాయని మొత్తం 97 దరఖాస్తులు వచ్చాయని ఆర్జిలను పరిష్కరించాటానికి సంబంధిత అధికారులకు పంపటం జరిగిందని తెలిపారు.ఈ సమావేశం లో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సీపీ ఓ కిషన్, డి ఈ ఓ అశోక్, డి యమ్ హెచ్ ఓ కోటాచలం, డి ఎ ఓ శ్రీధర్ రెడ్డి,వెల్ఫేర్ అధికారులు శంకర్, దయానంద రాణి, జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్,పరిపాలన ధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు సాయిగౌడ్,శ్రీనివాస రాజ్, శ్రీనివాస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

భువనగిరి, మే 5 ప్రభాతవార్త:

ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 48 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖ ాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష ్కరించా లన్నారు.అందులో రెవిన్యూ శాఖ 29, జిల్లా పంచాయతీ శాఖ 8, సర్వే ల్యాండ్స్ 3, హౌసింగ్ 2, ఆర్.టి.సి 2, లేబర్, విద్య శాఖ, ఇంటర్మీడియట్ , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.పభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాలను మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో తిరిగి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక దృష్టి సారించాలని ,ఇండ్ల నిర్మాణం కోసం బేస్మెంట్ పూర్తి అయితే ప్రభుత్వం



కట్టుబడికి లక్ష రూపాయలు మీ అకౌంట్ లో జమ చేస్తుందని , ఆ తదుపరి 2 లక్షలు జమ చేస్తుందని తెలియజేసి ప్రతి ఒక్క పేద కుటుంబం ఇళ్ళు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ ఏ ఓ జగన్మోహన్ ప్రసాద్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు మే 5 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రు ద్రాభిషేకములు, బిళ్వఅర్చనలు, సహస్రనామ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష ్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నరి ్స ంహా ండ్డి,ధర్మకర్తలు,అధిక సంఖలో భక్తులు పాల్గొన్నారు.

# అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటా

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త మే.0 5

ఇందిరమ్మ ఇండ్లలో అనర్హులు రాకుండా మండల ప్రత్యేక అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు . జాబితాలో ఒక్క శాతం అనర్హులు ఉండరాదని ,ఒకవేళ ఉన్నట్లయితే ఎమ్ ఎస్ ఓ (మండల స్పెషల్ ఆఫీసర్) దే పూర్తి బాధ్యత అని అన్నారు. ఎలాంటి అధికారిక, రాజకీయ వత్తిడులకు లోను కాకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు ఇవ్వడం ఒక గొప్ప విషయమని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఇది వరకు వివిధ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం పొందిన వారికి తిరిగి రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు అర్హత ఉండదని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాస పథకం లక్ష్యాన్ని పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ వారాంతానికి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన దర్తి ఆబా యోజన పథకం ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పంపించాలని ఆదేశించారు. ఈ నెల 12న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనాన్ని సందర్శిస్తున్న దృష్ట్యా





బుద్ధవనం,విజయ విహార్ ల వద్ద శానిటేషన్ , లైటింగ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారిని ఆదేశించారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు వ్యక్తిగతంగా ఆహ్వానం పలకాలని స్థానిక సంస్థల ఇంఛార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని పునరుద్ఘాటించారు. ప్రత్యేకించి ఎండలో పని చేసే వారికి సౌకర్యాలను కల్పించడంలో నిరక్ష ్యం వహించవద్దన్నారు .పనిచేసే చోట నీడ, తాగునీరు , ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఉంచాలని తెలిపారు. నీట్ పరీక్షలు విజయవంతంగా నిర్వహించినందుకు గాను సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. కాగా సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. ఈ ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే కొన్ని పరిష్కరించగా, మరికొన్నిటిని సంబంధిత అధికారుల ద్వారా పరిష్కారానికి పంపించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, నల్గొండ ఇన్చార్జి డిఆర్ఓ ,ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# రైతుల ముంగిట్లో వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు

చౌటుప్పల్, మే 5 ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు చూసించిన విధానంలో వ్యవసాయ సాగు చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించవచ్చని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి అన్నారు. మల్కాపురం గ్రామంలో అన్నదాతలకు అగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. సదస్సును ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, తమశీల్దార్ హరిక్రిష్ణలతో కలిసి ఆయన ప్రారంభించి ప్రసంగించారు. తక్కువ యూరియా వాడటం వల్ల సాగు ఖర్చు తగ్గుతుందన్నారు. నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడే విధంగా అవసరాన్ని బట్టి రసాయన ఎరువులను వాడాలన్నారు. ఎరువుల దుఖానాల్లో కొనుగోలు చేసిన సమయంలో ఇచ్చిన రశీదులను ఎప్పటికప్పుడు భద్రపర్చుకోవాలన్నారు. సాగునీటిని ఆదా చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. పంటల మార్పిడితోనే అధిక దిగుబడులు పొందవచ్చని, అధికారుల సూచన తీసుకుని వ్యవసాయ సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, ఎంఎసి డైరెక్టర్ ఎండి.గౌస్‌ఖాన్, పబ్బు శ్రీకాంత్, బోయ వెంకట్ తదితరులున్నారు.

